
ఈనాడు నల్గొండ
శుక్రవారం అక్టోబరు 4, 2024

నేడు 'ప్రపంచ చిరునవ్వు దినోత్సవం'



కాస్త నవ్వండి.. బాస్..!


మిర్యాలగూడ పట్టణం, న్యూస్‌టుడే: నవ్వు నాలుగు విధాలా చేటు.. అనేది పాత సామెత.. నవ్వు నలభై విధాల మేటి అనేది నేటి సామెత. నవ్వడం ఒక భోగం.. నవ్వించడం ఒక యోగం.. నవ్వకపోవడం ఒక రోగం.. అన్నాడో సినీ కవి. ఎలాంటి సమస్యనైనా చిన్న చిరునవ్వుతో దూరం చేయొచ్చంటున్నారు నిపుణులు. ఇలాంటి నవ్వు పట్ల నేటి తరానికి అవగాహన లేకపోవడంతో నిరంతరం ఘర్షణలు, తగాదాలతో కాలం గడుపుతున్నారు. మరో వైపు సమాజంలో భావి భారత పౌరులను తీర్చి దిద్దే ఉపాధ్యాయులు, శాంతి భద్రతలను పరిరక్షించే పోలీసులు నవ్వుతో తమ సేవలు అందించడం వల్ల మెరుగైన ఫలితాలు పొందొచ్చని నిపుణులు సూచిస్తున్నారు. నవ్వు గొప్పతనాన్ని వివరించేందుకు ఏటా అక్టోబరు మొదటి శుక్రవారం 'ప్రపంచ చిరునవ్వు దినోత్సవం' నిర్వహిస్తున్నారు.

చిరునవ్వు వల్ల కలిగే ప్రయోజనాలు ఇవీ..

- గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది.
- రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.
- రక్తపోటు తగ్గుతుంది.
- సహజ నొప్పి నివారిణిగా ఉపకరిస్తుంది.
- ఎక్కువ కాలం జీవించేందుకు దోహదపడుతుంది
- స్నేహబంధం బలపడుతుంది.
- ఒత్తిడిని తగ్గిస్తుంది.
- మానసిక స్థితిని మెరుగు పరుస్తుంది.
- యవ్వనంగా, ఆకర్షణీయంగా కనిపించేందుకు తోడ్పడుతుంది.
- ఇతరులలో నమ్మకాన్ని కలిగిస్తుంది.

చిన్న చిరునవ్వుతో అనేక సమస్యలు దూరం..

ఏదైనా సమస్యతో వచ్చిన వారిని చిన్న చిరునవ్వుతో పలకరిస్తే కొండంత అండ దొరికినట్లు భావిస్తారు. ఉమ్మడి జిల్లాలో 3,209 పాఠశాలలు ఉండగా.. వీటిలో 2,11,009 మంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో అనేక మంది విద్యార్థులు ఒకటి, రెండు సబ్జెక్టుల్లో వెనుకబడి ఉంటున్నారు. మరి కొంత మంది నలుగురిలో కలిసేందుకు ఇబ్బంది పడుతుంటారు. అయితే ఆయా తరగతుల ఉపాధ్యాయులు చిరునవ్వుతో విద్యార్థులతో స్నేహ పూర్వకంగా మెలిగితే వారి సమస్యలు దూరం చేయొచ్చంటున్నారు నిపుణులు. కోపంతో కాకుండా చిరునవ్వుతో విద్యార్థులకు పాఠాలు బోధించడం వల్ల అవి త్వరగా వారి మెదడులో నిక్షిప్తం అవుతాయని నిపుణులు చెబుతున్నారు.



ఉపయోగాలు ఇలా..

డాక్టర్ భవాని, మానసిక వైద్య నిపుణురాలు, మిర్యాలగూడ




అనుక్షణం నవ్వుతూ ఉండటం వల్ల ఎండార్ఫిన్ అనే హార్మోన్ విడుదలై సంతోషాన్ని అందించడంతో పాటు మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగు పడుతుంది. నవ్వుతూ ఉండే వారికే ఎక్కువ మంది స్నేహితులు ఉంటారు. తరచూ చిరునవ్వుతో ఉండటం వల్ల ఒత్తిడి తగ్గడంతో పాటు గుండె జబ్బులు నియంత్రణలో ఉండటం, రోగ నిరోధక శక్తి వృద్ధి చెందడం వంటి ప్రయోజనాలు కలుగుతాయి.

కాఠిన్యాన్ని దూరం చేయాలి..



పోలీసులంటే సాధారణ పౌరులకు సైతం ఒక రకమైన భయం కలుగుతుంది. దీనిని నివారించేందుకు ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తున్నట్లు ప్రభుత్వాలు చెబుతున్నప్పటికీ అమలులో మాత్రం అంతంత మాత్రంగానే ఉంది. దీంతో పోలీసులతో తమ సమస్యను మనస్ఫూర్తిగా చెప్పే అవకాశం ప్రజలకు దక్కడం లేదు. దీన్ని నివారించేందుకు పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలతో పోలీసులు చిరునవ్వుతో పలకరిస్తే వారి సమస్యలు వివరంగా చెప్పగలిగే వాతావరణం ఏర్పడుతుందని మానసిక నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం అనేక మంది ఉమ్మడి జిల్లా యువత పోలీస్ శాఖలో వివిధ హోదాల్లో ఉద్యోగాలు సాధించారు. వీరంతా తమ విధులను చిరునవ్వుతో నిర్వర్తించాలని నిపుణులు సూచిస్తున్నారు.





శాంతి చిరునవ్వుతోనే ప్రారంభమవుతుంది: మదర్ థెరిసా

డీజేలకు అనుమతి లేదు: ఎస్పీ

నల్గొండ అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు, డీజేల వినియోగంపై ఈనెల 14 వరకు నిషేధం విధించినట్లు జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డీజేల నుంచి ఉత్పన్నమయ్యే అధిక డెసిబుల్స్ వల్ల మానవ ఆరోగ్యంపై ప్రభావం పడుతోందని.. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వీటిని నిషేధించినట్లు వివరించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

పల్లె ఓటర్ల లెక్క తేలింది



మిర్యాలగూడలో పంచాయతీలో తుది ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్న ఎంపీడీవో శేషగిరి శర్మ(పాత చిత్రం)

మిర్యాలగూడ పట్టణం, భువనగిరి పట్టణం, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఇటీవలే ఎన్నికల సంఘం తుది ఓటరు జాబితాను విడుదల చేసింది. ఈ జాబితా ప్రకారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 71 మండలాలకు 1,768 గ్రామ పంచాయతీలు, 15,478 వార్డులు ఉన్నాయి. మొత్తం 22,45,868 మంది గ్రామీణ ఓటర్లు ఉండగా.. వీరిలో పురుషులు 11,11,488 మంది, మహిళలు 11,34,305 మంది, థర్డ్ జెండర్ 75 మంది ఉన్నారు.

రాష్ట్రంలోనే నల్గొండ జిల్లాలో అత్యధికం..

ఉమ్మడి జిల్లాలోని నల్గొండ జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధికంగా 10,42,545 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో మహిళలు 5,25,780 మంది, పురుషులు 5,16,713 మంది, థర్డ్ జెండర్ 52 మంది ఉన్నారు. సూర్యాపేట జిల్లాలో మొత్తం 6,82,882 మంది ఓటర్లు ఉండగా.. వీరిలో మహిళలు 3,47,320 మంది, పురుషులు 3,35,542 మంది, థర్డ్ జెండర్ 20 మంది ఉన్నారు. యాదాద్రి జిల్లాలో మొత్తం 5,20,441 మంది ఓటర్లు ఉండగా.. మహిళలు 2,61,205 మంది, పురుషులు 2,59,233 మంది, థర్డ్ జెండర్ ముగ్గురు ఉన్నారు.

మూడు జిల్లాల్లో మహిళలే అత్యధికం..

ఉమ్మడి జిల్లాలోని నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాలోని గ్రామీణ ఓటర్లలో మహిళలే అత్యధికంగా ఉన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పురుషులకంటే మహిళలు 22,817 మంది అధికంగా ఉండగా.. సూర్యాపేట జిల్లాలో 11,778 మంది, నల్గొండ జిల్లాలో 9,067 మంది, యాదాద్రి జిల్లాలో 1,972 మంది మహిళలు అధికంగా ఉన్నారు.

ఉమ్మడి జిల్లాలో గ్రామీణ ఓటర్ల వివరాలు..

జిల్లా	మండలాలు	పంచాయతీలు	వార్డులు	పురుషులు	మహిళలు	థర్డ్ జెండర్
నల్గొండ	31	856	7,392	5,16,713	5,25,780	52
సూర్యాపేట	23	486	4,388	3,35,542	3,47,320	20
యాదాద్రి	17	426	3,698	2,59,233	2,61,205	3



ముత్యాలమ్మ కాలనీలో అమ్మవారి పూజలో భవాని స్వాములు

బాలత్రిపుర సుందరీదేవిగా..అమ్మవారు

దేవీ నవరాత్రి ఉత్సవ పూజలు వైభవంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారి ఆలయాలతో పాటు కాలనీలలో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు జరిపించారు. మొదటి రోజు అమ్మవారు బాలత్రిపుర సుందరీదేవిగా పూజలందుకున్నారు. – న్యూస్‌టుడే,నీలగిరి

ఈ నీరు తాగేదెలా..!

దేవరకొండ, న్యూస్‌టుడే: దేవరకొండ మండలం కొండభీమనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పర్షతండాలో 80 కుటుంబాలు నివసిస్తున్నాయి. అందరు గిరిజనులే కావడంతో కూలి, నాలి చేస్తూ జీవనం గడుపుతున్నారు. ఇదిలా ఉండగా తండాలోని మిషన్ భగీరథ ట్యాంకులోని నీరు కలుషితం కావడంతో తండా ప్రజలు బెంబేలెత్తుతున్నారు. వాటినే తాగుతూ జ్వరాలు, చర్మవ్యాధుల బారిన పడుతున్నామని అంజి నాయక్ అనే యువకుడు ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ ద్వారా కొద్ది రోజులుగా చెత్తాచెదారం మిషన్ భగీరథ ట్యాంకుకు వచ్చి చేరుతున్నా పట్టించుకోకపోవడంపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌ను వివరణ కోరగా గన్యనాయక్ తండా వద్ద పైప్‌లైన్ లీకేజీ జరిగి కొంత నీరు బురద మయంగా మారాయని, వాటిని సరి చేస్తున్నట్లు తెలిపారు.



మిషన్ భగీరథలో కలుషితమైన తాగునీరు

రూ.500 కోట్లతో నీలగిరిలో మౌలిక సౌకర్యాలు: మంత్రి



మటన్ మార్కెట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, చిత్రంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, పురచైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

నల్గొండ జిల్లా పరిషత్తు, న్యూస్‌టుడే: పల్లెల్లో, పట్టణాల్లో సీసీ రోడ్లు, కాల్వల నిర్మాణంతో పాటు చెరువులను కృష్ణా జలాలతో నింపినప్పుడే కల సాకారం అవుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.75 లక్షలతో చంద్రగిరి విల్లాస్ నుంచి నిర్మించనున్న రోడ్డు పనులకు, ఏఆర్‌నగర్ నుంచి ముషంపల్లి వరకు రూ.35 లక్షల వ్యయంతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

☛ తాళ్లాబాయిగూడెం నుంచి పిఠంపల్లి రోడ్డు విస్తరణ పనులకు రూ.6 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఎంజీ యూనివర్సిటీ పక్కన రూ.25 కోట్ల వ్యయంతో హరిత హోటల్‌ను టూరిజం శాఖ ద్వారా నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. నల్గొండలో రూ.500 కోట్లతో రహదారులు, మురుగు కాల్వల నిర్మాణాలతో పాటు, నిరంతరం తాగునీరు అందించేందుకు 15 ట్యాంకుల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు.

☛ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పట్టణంలో మటన్ మార్కెటును నిర్మించామన్నారు. దానికి కొనసాగింపుగా స్లాటర్ హౌజ్ నిర్మాణానికి స్థలం చూడాలని కలెక్టర్‌ను ఆదేశించారు. అనంతరం మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి అర్జీలు స్వీకరించారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్, పుర కమిషనర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ రమేష్ గౌడ్, పుర కమిషనర్ ముసాబ్ అహ్మద్ సయ్యద్, ఎస్‌ఈలు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ఈఈలు సత్యనారాయణ, రాములు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు కరుణాకర్‌రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, సమద్, శ్రీనివాస్, గణేష్ పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ వెలుగుల మధ్య డీఎస్సీ పత్రాల పరిశీలన



సెల్‌ఫోన్ లైట్ల వెలుతురులో ధ్రువీకరణ పత్రాలు పరిశీలన చేస్తున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు

నల్గొండ విద్యావిభాగం, న్యూస్‌టుడే: నల్గొండలోని ప్రభుత్వ డైట్ కళాశాలలో రెండో రోజు ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్, ఎల్పీటీ, పీఈటీ, విభాగాల్లో ధ్రువపత్రాల పరిశీలన చేపట్టారు. వీటిని సెల్‌ఫోన్ లైట్ల మధ్య చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. మధ్యాహ్నం నుంచి వర్షం పడటం, కరెంట్ పోవడంతో పరిశీలనకు ఆటంకం ఏర్పడింది. స్కూల్ అసిస్టెంట్ బయోసైన్స్, సోషల్, తెలుగు, హిందీ సబ్జెక్టుల కౌంటర్ల వద్ద ఈ పరిస్థితి నెలకొంది.

713 మంది అభ్యర్థుల పరిశీలన పూర్తి.. రెండు రోజుల్లో మొత్తం 713 మంది అభ్యర్థులు తమ ధ్రువపత్రాలను పరిశీలించుకున్నారు. మొత్తం 1494 మంది అభ్యర్థులకు ఇంకా 781 మంది రావాల్సి ఉంది. ఎస్జీటీలో 1041 మందికి గాను 543 మంది, పీఈటీ 18 మందికి 10 మంది అభ్యర్థులు తమ ధ్రువీకరణ పత్రాలను పరిశీలించుకున్నారు. శుక్రవారం, శనివారం కూడా పరిశీలన కొనసాగుతుందని డీఈవో బి.భిక్షపతి తెలిపారు.

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను ఘనంగా నిర్వహించాలి

టీఎస్‌యూటీఎఫ్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి →



నల్గొండ విద్యావిభాగం, న్యూస్‌టుడే: నల్గొండలో డిసెంబరులో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర మహాసభలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తెలిపారు. నల్గొండలోని ఎస్బీఆర్ గార్డెన్స్‌లో గురువారం జరిగిన టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర మహాసభల నిర్వహణను నల్గొండ జిల్లాకు ఇచ్చిన అవకాశంగా ఉపయోగించుకోవాలని సూచించారు

సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో యూటీఎఫ్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తైందని వివరించారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఛైర్మన్‌గా రాష్ట్ర మహాసభల ఆహ్వానసంఘ కమిటీని ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్. రాములు, కోశాధికారి లక్ష్మారెడ్డి, కార్యదర్శులు రాజశేఖర్‌రెడ్డి, నాగమణి, సీనియర్ నాయకులు మాణిక్‌రెడ్డి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

☛ కమిటీ సభ్యులు ఛైర్మన్‌గా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, కార్యనిర్వాహక ఛైర్మన్‌గా ఎం.రాజశేఖర్‌రెడ్డి, కో ఛైర్మన్‌లుగా జి.నాగమణి, వై.సైదులు, ప్రధానకార్యదర్శిగా పి.వెంకటేశం, కోశాధికారిగా నర్రా శేఖర్‌రెడ్డి, వైస్‌ఛైర్మన్లుగా బి.శ్రీనివాసాచారి, బి.అరుణ, ఆంజనేయులు, టి.వీరారెడ్డి, వి.బంగారయ్యను ఎన్నుకున్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, NALGONDA DISTRICT AT: NALGONDA

TRANSFER O.P. NO.11 OF 2023

BETWEEN:

SRI CH. JANGA REDDY ...Petitioner

AND

CH. JANGI REDDY & 5 OTHERS ..... Respondents

TO

Adapala Sandeep, S/o. Indrasena Reddy, Aged About 36 Years, Occ: Business, R/o. H.No.4-12, Cherukupally Village, Gundlapally Mandal, Nalgonda District.

Sirs.

Whereas the Petitioner filed the above Transfer O.P. to withdraw O.S. No.279/2021 from Hon'ble Principal Junior Civil Judge, Devarakonda and transfer to the Hon'ble Additional Junior Civil Judge, Devarakonda to try along with the O.S. No.274/2021, The Hon'ble Court posted the above Transfer O.P. on 29.10.2024 at 10.30 a.m. for your appearance.

Therefore, you are hereby requested to appear before the Hon'ble Principal District Judge, Nalgonda at Nalgonda on 29.10.2024 at 10.30 a.m. either in person or through a Counsel duly instructed. Otherwise the matter will be decided ex parte.

(BY ORDER OF THE COURT)

Sd/- (V.RANGA REDDY) Advocate
H.No.11-8-148, Plot No. 33 & 34 Road.No. 3, Vikasnagar Rangareddy Dist Ph.9848070418
(Counsel for the Petitioner)

బయటి ధాన్యం కొనొద్దు: కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నల్గొండ సంక్షేమం, న్యూస్‌టుడే: ఎట్టి పరిస్థితుల్లో బయటి ధాన్యాన్ని కొనుగోలు చేయవద్దని.. ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి ధాన్యం రావడానికి వీల్లేదని కలెక్టర్ సి.నారాయణరెడ్డి స్పష్టం చేశారు. 2024-25 వానాకాలం ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, తీసుకోవాల్సిన చర్యలపై గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సన్న ధాన్యానికి ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వాడపల్లి, నాగార్జునసాగర్‌లలో చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

డీఎస్‌వో కార్యాలయంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. సమస్యలు ఉంటే చరవాణి 99634 07064కు ఫోన్‌చేసి తెలపాలన్నారు. రాష్ట్ర స్థాయిలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి కంట్రోల్ రూం 1967 లేదా 1800-425-00333 నెంబర్లకు ఫోన్ చేయవచ్చన్నారు. గ్రేడ్-ఏ ధాన్యానికి రూ.2320, సాధారణ రకానికి రూ.2300 మద్దతు ధర ప్రకటించిందని, సన్నధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తున్నదని తెలిపారు. జిల్లాలో నిర్దేశించిన 375 ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారంలో ప్రారంభించాలన్నారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

SRI VENKATESWARA ENGINEERING COLLEGE
(Sponsored by the Exhibition Society, Hyderabad)
(Approved by the AICTE, New Delhi & Affiliated to JNTUH, HYD)
Estd: 1998
NH-65, Amaravadi Nagar, SURYAPET - 508 213, Suryapet Dist., T S

WANTED

Applications are invited from the eligible candidates for the posts of
PROFESSORS, ASSOC. PROFESSORS & ASST. PROFESSORS
in the departments of **CSE, CSM, ECE, EEE, MECH, Civil Engg. & H&B.S.**
(English, Physics, Chemistry, Maths & MBA) for B.Tech.
& Lecturers & Programmers for Diploma courses in DCSE, D-CIVIL & DEEE

Interested candidates are required to send their resume by post or email along with necessary document copies of Qualification & experience, Pan, Aadhar, on or before **18-10-2024** through e-mail: **establishment@sves-srpt.ac.in.** Selected candidates will be called for interview.

Sd/- Hony. Secretary





ఆశ వాలింది..!



నల్గొండ శివారులోని ఆర్జాలబావి కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యం

జిల్లాలో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి చేతికందే దశలో వరిపంట నేలవాలింది. నీటమునిగింది. ఈ సీజన్‌లో సన్నాలకు ధర ఎక్కువ వస్తుందని ఆశించిన రైతులకు వర్షం గుండెకోత మిగిల్చింది. ముందస్తుగా సాగు చేసిన వరి మరో వారంలో కోతకు రానుంది. ఈ దశలో వర్షాలు కురవడంతో పంట నేలవాలి రైతులు తీవ్రంగా నష్టపోయారు. గింజ పోసుకునే దశలో ఉన్న పంట కూడా నేలవాలడంతో దిగుబడి తగ్గే అవకాశం ఉందని వారు వాపోతున్నారు. లింగాల్లగూడెం, జి.యడవల్లి, ఏమిరెడ్డిగూడెం, కొత్తపల్లి, అనంతారం, చర్లగౌరారం స్టేజీ తదితర ప్రాంతాలో వరి పంట పూర్తిగా నేల వారింది. పత్తి పంటకు తెగుళ్లు వ్యాపిస్తాయని ఆందోళన చెందుతున్నారు.

ఈనాడు నల్గొండ – శాలిగౌరారం, కనగల్ న్యూస్‌టుడే



నల్గొండ: వర్షానికి నేలకు వాలిన వరి



రామాంజపురంలో తరాల నర్సింహకు చెందిన నాలుగెకరాల వరి నేలవాలిందిలా..



చర్లగౌరారం స్టేజీ వద్ద..

TG
(c) eenadu

వంటకు తప్పిన తంటా

◆ మధ్యాహ్నభోజన నిర్వాహకులకు బకాయి సొమ్ము విడుదల



బొందుగుల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు (పాతచిత్రం)

రాజపేట, భువనగిరి, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండి పెడుతున్న మహిళలకు ప్రభుత్వ పరంగా ఊరట లభించింది. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేసింది. జూన్ నుంచి ఆగస్టు వరకు ఉమ్మడి నల్గొండ జిల్లాకు రావాల్సిన మొత్తం రూ.4.84 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు భోజనం బిల్లులో 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తున్న విషయం తెలిసిందే. కోడిగుడ్ల బిల్లులను రాష్ట్రమే చెల్లిస్తుంది. మధ్యాహ్నభోజనం నిర్వహించే మహిళలకు చెల్లించే గౌరవ వేతనం రూ.3 వేల గౌరవ భృతిలో కేంద్ర ప్రభుత్వం వాటా రూ.600, మిగతా రూ.2,400 రాష్ట్ర ప్రభుత్వం భరిస్తున్న విషయం తెలిసిందే.

నేరుగా ఖాతాల్లోనే జమ..

ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో మొత్తం 3,210 మధ్యాహ్న భోజన ఏజెన్సీలున్నాయి. వీరు పాఠశాలల్లో ప్రతిరోజూ నియమిత మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. వంట చేసే మహిళలకు ఈ ఏడాది జూన్ నుంచి బిల్లులు రావాల్సి ఉంది. ప్రతి నెలా బిల్లులు చెల్లించకపోవడంతో నిర్వాహక మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డ విషయం తెలిసిందే. ముఖ్యంగా పెరుగుతున్న కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువుల ధరలతో గిట్టుబాటు కావడం లేదని, బిల్లులు సకాలంలో రాని కారణంగా వారు అప్పులు తెచ్చి వంట చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వారి పరిస్థితి తెలుసుకున్న ప్రభుత్వం నిర్వాహకులకు రావాల్సిన వంట ఖర్చులతో పాటు గౌరవ వేతనం కూడా విడుదల చేసింది. మూడు నెలలకు సంబంధించి మొత్తం సొమ్మును నేరుగా సదరు మహిళల ఖాతాల్లో జమ చేసినట్లుగా విద్యాశాఖ వర్గాలు వెల్లడించాయి.

ఉమ్మడి నల్గొండ జిల్లా బిల్లుల వివరాలు..

మొత్తం పాఠశాలలు :	విద్యార్థుల సంఖ్య
3,210	2,11,009
భోజనం బిల్లు :	రూ.3,40,47,153
కోడిగుడ్ల బిల్లు :	రూ. 1,43,64,900
మూడు నెలల మొత్తం బిల్లు :	రూ.4,84,12,053

కోడిగుడ్లకు మొత్తం చెల్లింపు..

ప్రభుత్వ ఆదేశం ప్రకారం మధ్యాహ్న భోజనంలో భాగంగా విద్యార్థులకు వారానికి మూడు సార్లు కోడిగుడ్లు అందిస్తున్నారు. వీటి బిల్లులు కూడా సకాలంలో చెల్లించకపోవడంతో నిర్వాహకులు కొంతమేర ఇబ్బందులు పడ్డారు. బహిరంగ మార్కెట్‌లో ఒక్కో గుడ్డు ధర రూ.6 ఉండగా.. ప్రభుత్వం వంట చేసే మహిళలకు రూ.5 చొప్పున మాత్రమే చెల్లిస్తుండటం గమనార్హం. అది కూడా నెలనెలా చెల్లించడం లేదు. ఏజెన్సీలు పెట్టుబడులకు బయట అప్పులు చేయాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న కోడిగుడ్లకు సంబంధించిన బిల్లులు కూడా వచ్చాయని పాఠశాల వర్గాలు అంటున్నాయి. జూన్ నుంచి గత ఆగస్టు నెల వరకు రావాల్సిన సొమ్మును ఎస్టీవో ద్వారా మహిళల ఖాతాల్లో జమ చేశారు. గత విద్యా సంవత్సరం బకాయిలు ఈ ఏడాది జూన్‌లో విడుదలైన విషయం తెలిసిందే. తాజాగా ఆగస్టు వరకు బిల్లులు చెల్లించడంతో మధ్యాహ్న వంట నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఆ ఊరంతా లారీలే..

వంద మందికి పైగా డ్రైవర్లే..!



సంస్థాన్ నారాయణపురం, న్యూస్‌టుడే: ఆ ఊళ్లో ఎవరినైనా కదిలిస్తే.. మా నాన్న డ్రైవరు, మాకు లారీలు ఉన్నాయి. మా అన్న డ్రైవర్, మా తమ్ముడు డ్రైవర్, వాళ్లకు లారీలు ఉన్నాయని చెబుతారు. ఎందుకంటే ఆ గ్రామంలో వందకుపైగా లారీ పరిశ్రమనే నమ్ముకొని జీవిస్తున్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామానికి ఒక ప్రత్యేకత ఉంది. 130 కుటుంబాలు ఉన్న ఈ ఊరిలో ప్రతి ఇంటిలో వ్యక్తి లారీ పరిశ్రమపైనే ఆధారపడి జీవిస్తుంటారు. ఇలా గ్రామంలో లారీ ఓనర్లు, డ్రైవర్లు, క్లీనర్లుగా పనిచేస్తున్నారు. ఊర్లో సుమారు 150కు పైగా లారీలు ఉండేవి. 45 ఏళ్లుగా ఈ వృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్నారు. ఇక్కడ కొన్ని కుటుంబాల్లో ఒక్కరికి నాలుగు వరకు లారీలు ఉండటం విశేషం.

మొదట క్లీనర్‌గా పనిచేసిన వారు డ్రైవర్లుగా మారారు. తర్వాత లారీ ఓనర్ కమ్ డ్రైవర్‌గా.. రాను రాను లారీలకు యజమానులుగా మారి ఒక్కొక్కరు రెండు నుంచి నాలుగు లారీలతో వ్యాపారం కొనసాగిస్తున్నారు. కొంత మంది డ్రైవింగ్ వీల్క సంబంధం లేకున్నా లారీ యజమానులుగా మారి డ్రైవర్లతో లారీ పరిశ్రమను నమ్ముకొని ఉపాధి పొందుతున్నారు. ఇక్కడ ప్రస్తుతమున్న యువత చాలా వరకు లారీ డ్రైవర్లుగానే ఉపాధి పొందుతున్నారు. కరోనా విపత్తు తర్వాత డ్రైవర్ వృత్తి ఇబ్బందికరంగా మారడంతో పాటు వ్యాపారం అంత లాభసాటిగా లేకపోవడంతో గ్రామంలో లారీ వృత్తి మసకబారుతోంది. నాలుగు లారీలు ఉన్నవారు ఒకటి రెండింటిని అమ్మేశారు. ఒక్క లారీ ఉన్న వారు డ్రైవర్లుగా మారారు. ప్రస్తుతం ఇప్పుడు సుమారు వంద లారీల వరకు ఉన్నాయి.

మొదట ఆ ఇద్దరే..

మొదట ఈ గ్రామంలో అంతటి భిక్షపతి, యాదయ్యలు 1980లో డ్రైవర్లుగా ఉన్నారు. వీరి వద్ద క్లీనర్‌గా వెళ్లి డ్రైవర్లుగా మారుతూ.. ఒకరి నుంచి ఒకరు ఈతరాల లారీ డ్రైవర్లు, ఓనర్లుగా మారారు. మొదట గ్రామంలో లారీ యజమానిగా మారింది కూడా అంతటి భిక్షపతే. ఐతే ఈ ఊళ్లో డ్రైవర్లుగా పని చేసి వయసు మీద పడిన వారు ప్రస్తుతం వ్యవసాయం చేసుకుంటున్నారు. ఆ ఇంట్లో లారీ పరిశ్రమను మాత్రం వదలేదు. దసరా పండుగ రోజు ఈ లారీలన్నీ స్వగ్రామం చేరుకుంటాయి. లారీల రాకతో ఈ గ్రామం సందడిగా మారుతుంది. తెలంగాణ రాష్ట్ర ఇసుక లారీల యాజమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా సుర్వి యాదయ్య, ఆటో నగర్ ఇసుక లారీల యజమానుల సంఘం అధ్యక్షుడిగా ఉన్న సుర్వి రాజుగౌడ్ అల్లందేవి చెర్వు గ్రామస్థులే కావడం విశేషం.



నలభై ఏళ్ల క్రితం మొదటిసారి అంతటి భిక్షపతి కొనుగోలు చేసిన లారీ (దాచిన చిత్రం)

సిమెంట్స్ కర్మాగారంపై పీసీబీ చర్యలు?

దామరచర్ల, న్యూస్‌టుడే: కాలుష్య నియంత్రణలో విఫలమైన ఓ సిమెంట్ కర్మాగారంపై పీసీబీ (కాలుష్య నియంత్రణ మండలి) అధికారులు చర్యలు చేపట్టినట్లు సమాచారం. నల్గొండ జిల్లా దామరచర్ల మండలంలోని సిమెంట్ పరిశ్రమను గురువారం తనిఖీ చేసిన పీసీబీ అధికారులు.. తదుపరి ఉత్తర్వులు జారీ చేసేంత వరకు ప్లాంట్‌లోని రన్ చేయవద్దని లిఖిత పూర్వకంగా యజమానులకు సూచించారు. నెల రోజులుగా పరిశ్రమ నుంచి విపరీతంగా దుమ్ము, పొగ విడుదల కావడంతో పరిసర గ్రామాల ప్రజలు పీసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. పీసీబీ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరుపగా ప్లాంటులో డస్ట్ క్లీనర్లు అమర్చకపోవడంతో అధిక మోతాదులో పొగ గొట్టాల ద్వారా దుమ్ము వెలువడుతున్నట్లు గుర్తించినట్లు సమాచారం. ఈ విషయమై పీసీబీ అధికారులను సంప్రదించేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేరు. తహసీల్దార్ జవహర్‌లాల్‌ను అడుగగా తమకు సమాచారం లేదన్నారు.

సెమీస్‌కు చేరిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు

వరంగల్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: ఓరుగల్లు కేంద్రంగా జరుగుతున్న రాష్ట్రస్థాయి అండర్-19 క్రికెట్ పోటీలు సెమీస్‌కు చేరాయి. గురువారం కోమటిపల్లి మైదానంలో నిజామాబాద్, ఖమ్మం ఉమ్మడి జిల్లా జట్ల మధ్య జరిగిన ఉత్కంఠ పోరులో ఒక్క వికెట్ తేడాతో ఖమ్మం విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన నిజామాబాద్ జట్టు నిర్ణీత 35 ఓవర్లలో 207 పరుగులు చేసింది. విక్రాంత్‌రెడ్డి 137 పరుగులతో రాణించాడు. ఛేదనలో ఖమ్మం జట్టు నిర్ణీత 35 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 208 పరుగులు చేసి.. సెమీస్‌లోకి దూసుకెళ్లింది. దివిన్ 75, రత్న ఆర్యన్ 45 పరుగులతో విజయంలో కీలకపాత్ర పోషించారు.

నాన్నే స్ఫూర్తి..!

మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్



మిర్యాలగూడ పట్టణం, న్యూస్‌టుడే: ప్రతిష్ఠాత్మక ఐఐటీ కాన్పూర్‌లో ఇంజినీరింగ్ పట్టా పొందినప్పటికీ.. సివిల్ సర్వీసెస్‌లో ఐఆర్ఎస్ సాధించిన నాన్న స్ఫూర్తితో కష్టపడి చదివి తొలి ప్రయత్నంలోనే 70వ ర్యాంకుతో ఐఏఎస్ సాధించానంటున్నారు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి. 2022 బ్యాచ్‌కు చెందిన ఆయన వికారాబాద్‌లో అదనపు కలెక్టర్‌గా శిక్షణ పొంది.. ఇటీవలే మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన 'న్యూస్‌టుడే'తో పలు విషయాలు పంచుకున్నారు.

పలు రాష్ట్రాల్లో చదువు..

నాన్న జగదీశ్‌బాబు ఆదాయ పన్నుశాఖలో ఐఆర్ఎస్ హోదాలో అధికారిగా పని చేస్తున్నారు. అమ్మ సుధారాణి గృహిణి. నాన్న ఉద్యోగ రీత్యా నా చదువు ఆరో తరగతి వరకు ముంబయిలో, ఏడు, ఎనిమిది తరగతులు దిల్లీలో, తొమ్మిది నుంచి 12వ తరగతి వరకు హైదరాబాద్‌లో సాగింది. అనంతరం ఐఐటీ కాన్పూర్‌లో కెమికల్ ఇంజినీరింగ్‌లో 2020లో ఇంజినీరింగ్ పూర్తి చేశాను. నాన్న స్ఫూర్తితో సివిల్స్‌కు సన్నద్ధమై 2022లో తొలి ప్రయత్నంలోనే 70వ ర్యాంకుతో ఐఏఎస్ ఎంపికయ్యాను. తెలంగాణ క్యాడర్‌కు కేటాయించటంతో.. రెండేళ్ల పాటు వికారాబాద్‌లో అదనపు కలెక్టర్‌గా ప్రస్తుత జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి వద్ద శిక్షణ పొందాను. శిక్షణ అనంతరం తొలిసారి మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించాను.

అదే నా వ్యాపకం..

ఖాళీ సమయాల్లో క్రికెట్ ఆడటం, ఓటీటీలో సినిమాలు చూడటం నా అలవాటు. ప్రస్తుతం పెద్ద డివిజన్‌కు బాధ్యతలు చేపట్టడంతో క్రికెట్ ఆడే సమయం ఉండటం లేదు. వయోవృద్ధుల సమస్యలు పరిష్కరించి.. వారి సంక్షేమానికి తక్షణమే చర్యలు చేపడుతున్నాం. ప్రజలు ఎటువంటి సమస్యలు ఉన్నా.. నేరుగా కార్యాలయంలో కలవచ్చు. మిర్యాలగూడ వంటి ప్రాంతంలో పని చేయడం నాకు సంతోషం.

విద్య, వైద్యానికి ప్రాధాన్యం..

రానున్న కొన్నేళ్లలో ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పించడంతో పాటు నైపుణ్యాభివృద్ధి పెంచడమే ధ్యేయంగా ఐఏఎస్‌కు సన్నద్ధమయ్యాను. ప్రస్తుతం సబ్ కలెక్టర్‌గా ధరణి, భూ సమస్యలు వంటివి పరిష్కరిస్తూనే విద్య, వైద్యానికి ప్రాధాన్యం ఇస్తున్నాను. బాధ్యతలు చేపట్టిన తర్వాత వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించడంతో పాటు ఓటరు జాబితా సవరణ ముమ్మరంగా చేపడుతున్నాం. అనంతరం గ్రామ పంచాయతీ ఎన్నికలపై దృష్టి కేంద్రీకరించనున్నాం. ఇటువంటి ఉద్యోగాల్లో పేదలు, దివ్యాంగులను కలిసి వారి సమస్యలు తెలుసుకునే అవకాశం ఉంటుంది.

ప్రణాళికాబద్ధంగా పది గంటలు చాలు..

కరోనా సమయంలో సివిల్స్ సన్నద్ధమైనందున స్వతహాగా ఆన్‌లైన్‌లో చదువుకున్నాను. రోజుకు కేవలం పది గంటల పాటు మాత్రమే చదివాను. సివిల్స్, ఇతర ఉద్యోగాలకు సన్నద్ధమయ్యే వారు ప్రణాళికబద్ధంగా రోజుకు 10 గంటల పాటు చదివితే చాలు. ప్రస్తుతం ఆన్‌లైన్‌తో పాటు టెలిగ్రామ్ వంటి యాప్‌లలో అనేక మంది నిపుణుల నోట్స్ అందుబాటులో ఉన్నాయి. వాటిని సమగ్రంగా చదివితే ఉద్యోగం సాధించడం కష్టమేమీ కాదు.

డిజిటల్ కార్డుల సర్వే పరిశీలన

నకిరేకల్, న్యూస్‌టుడే: నకిరేకల్ పురపాలిక పరిధి తొమ్మిదో వార్డులో మొదలైన కుటుంబ డిజిటల్ కార్డుల పైలెట్ ప్రాజెక్టు సర్వే కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితారామచంద్రన్ గురువారం పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో మాట్లాడారు. సర్వేను గడువులోగా పూర్తిచేయాలని, ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, ఎంపీడీవో చంద్రశేఖర్, పుర కమిషనర్ డి.బాలయ్య పాల్గొన్నారు.



నకిరేకల్: అధికారులతో మాట్లాడుతున్న రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితారామచంద్రన్

మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

భూదాన్ పోచంపల్లి, న్యూస్‌టుడే: ప్రేమించిన యువతితో వివాహం అవుతుందో లేదోనని మనస్తాపానికి గురైన యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన పోచంపల్లి పట్టణం గాంధీనగర్‌కాలనీలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై భాస్కర్‌రెడ్డి కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన చిలుక శ్రీనివాస్(22) ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. బంధువైన యువతిని ప్రేమిస్తున్నాడు. వివాహానికి కుటుంబ సభ్యులు ఒప్పుకుంటారో లేదోనని ఆందోళనకు గురయ్యాడు. బుధవారం రాత్రి కుటుంబ సభ్యులు బతుకమ్మ ఆడటానికి బయటికి వెళ్లగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. కుటుంబ సభ్యులు వచ్చి చూసేసరికి విగతజీవిగా ఉండటంతో పోలీసులకు సమాచారం అందించారు. గురువారం కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యుదాఘాతంతో రైతు దుర్మరణం

చండూరు, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో ఓ రైతు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని కస్తాల గ్రామంలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మెండు మల్లారెడ్డి(42) తన వ్యవసాయ పొలం సమీపంలోని విద్యుత్తు నియంత్రికకు మరమ్మతులు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. మృతుడు భార్య రమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎన్.వెంకన్న తెలిపారు.



మల్లారెడ్డి

చికెన్ ధరలు

ఫాంరేటు	112-00
రిటైల్	134-00
డ్రెస్డ్	194-00
స్కిన్‌లెస్	221-00

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

దేవరకొండ, న్యూస్‌టుడే: దేవరకొండ పట్టణ శివారులోని గ్రీన్ దాబాలో పని చేసే ఓ యువకుడు బుధవారం అర్ధరాత్రి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పోలీసులు, బంధువుల వివరాల ప్రకారం.. దేవరకొండ మండలం కొమ్మేపల్లి గ్రామానికి చెందిన అంకూరి బుచ్చయ్య (30) నాలుగేళ్లుగా పట్టణ శివారులోని గ్రీన్ దాబాలో పని చేస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం గాంధీ జయంతి సందర్భంగా గ్రీన్ దాబా రెస్టారెంట్ బంద్ కావడంతో దేవరకొండ పట్టణానికి వెళ్లి తిరిగి రాత్రయ్యాక దాబాకు వచ్చారు. గురువారం తెల్లవారుజామున దాబాలో పని చేసే బుచ్చయ్య మరుగుదొడ్డి సమీపంలో విగత జీవిగా పడి ఉన్నాడు. ఈ విషయాన్ని దాబా నిర్వాహకులు కుటుంబ సభ్యులకు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ నిర్వహించారు. కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా ముఖంపై రక్తస్రావం, చేయి నల్లబడటంతో మృతిపై స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు సీసీ కెమెరాలు పరిశీలించడంతో అవి పని చేయకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. మృతదేహాన్ని గురువారం దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నర్సింహులు తెలిపారు.



మృతి చెందిన బుచ్చయ్య

రజితది హత్యే..!

గుర్రంపోడు, న్యూస్‌టుడే: గుర్రంపోడు మండలం ములకపల్లిలో గత నెలలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన జాల రజిత(32)ది హత్యేనని పోలీసులు గురువారం తేల్చారు. మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు గురువారం గుర్రంపోడుకు వచ్చి ములకలపల్లిలో విచారణ జరిపారు. ఈ నేపథ్యంలో నిందితులుగా భావిస్తున్న జాల రాములును ఇది వరకే రిమాండ్ పంపగా, రెండు రోజుల క్రితం బెయిల్‌పై వచ్చారు. గురువారం డీఎస్పీ రాజశేఖర్ రాజు విచారణ అనంతరం ప్రధాన నిందితుడు రాములు భార్య జాల పార్వతమ్మ, ఆయన అన్న కుమారుడు జాల వెంకటయ్యను అరెస్టు చేశారు. ప్రాథమిక విచారణలో వీరు ముగ్గురు హత్యలో పాల్గొన్నట్టు తేలిందని ఆయన వెల్లడించారు. సెప్టెంబరు 29న ములకలపల్లిలో జాల రజిత ఉరి వేసుకుని మృతి చెందిన కేసును తొలుత ఆత్మహత్యగా నమోదు చేయడంతో ఈ కేసులో స్థానిక పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఏఎస్పీ రాములు నాయక్ నేతృత్వంతో ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించారు. త్వరలో పూర్తి వివరాలు పోలీస్ యంత్రాంగం వెల్లడించనుంది.



జాల రజిత

సాహితీ ప్రవంతి

మఠంపల్లి, న్యూస్‌టుడే: సాహిత్యాన్ని శోధించి తెలంగాణలో ప్రఖ్యాతి గాంచిన 100 మంది దాసు కవులను నేటి తరానికి పరిచయం చేసిన ఓ యువ రచయిత్రి అందులో తన పరిశోధన పూర్తిచేసి ఓయూ నుంచి ఇటీవలే డాక్టరేట్ అందుకున్నారు. శతక రచనలతో పాటు మేఘ ప్రవంతి పేరుతో ఓ కవితా సంపుటినీ వెలువరించి దాన్ని సామాజిక కోణంలో తీర్చిదిద్దారు.. సొంతగా ప్రారంభించిన యూట్యూబ్ ఛానెల్ ద్వారా దేశభక్తి, జానపద గీతాలను స్వయంగా రాసి వాటికి స్వరకల్పన చేయడంతో పాటు స్వీయ గానంతో వీక్షకుల ఆదరణ పొందుతున్నారు. చిత్ర రంగంలోనూ నేపథ్య గాయనిగా వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని తనదైన బాణిలో రాణిస్తున్నారు.



కథానాయకుడు రాజ్‌తరుణ్ నుంచి జ్ఞాపిక అందుకుంటున్న మేఘప్రవంతి (పాత చిత్రం)



చిత్రగీతాన్ని ఆలపిస్తున్న మేఘప్రవంతి


పరిశోధనలో ప్రత్యేకత..

మఠంపల్లికి చెందిన ఉండేటి మేఘప్రవంతి సాహిత్యంపై మక్కువతో ఎంఏ తెలుగు, అనంతర కాలంలో ఎంఫిల్ పూర్తిచేసి ప్రస్తుతం జగ్గిరిగుట్ట గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలిగా పనిచేస్తున్నారు. పీహెచ్‌డీ చేయాలన్న తన చిరకాల స్వప్నం నెరవేర్చుకునేందుకు 2017లో ఓయూలో నిర్వహించిన ప్రతిభా పాటవ పరీక్షకు హాజరై ఐదో స్థానంలో నిలిచారు. పరిశోధనాంశంగా తెలంగాణ దాసు సాహిత్యాన్ని ఎంచుకుని భక్తాగ్రేసరులుగా ప్రఖ్యాతి గాంచిన రామదాసు, వేపూరు హనుమద్దాసు, మన్నెకొండ హనుమద్దాసు, ఈగ బుచ్చిదాసు, దున్న ఇద్దాసు తదితర 100 మంది వాగ్గేయకారుల సాహిత్యాన్ని స్పృశిస్తూ పరిశోధన కొనసాగించారు. 'అనాది అనాథ శతకం' పేరుతో 2021లో అనాదిగా అణచివేతకు గురవుతున్న దీనుల జీవితాలను ఇతివృత్తంగా తీసుకుని పద్య రచన చేశారు.

నేపథ్య గాయనిగా..

మేఘప్రవంతి అంధగాడు, హంతకుడు, రాణిగారి బంగ్లా, పోలీస్ పవర్, అదీ లెక్క, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ వంటి పలు చిత్రాల్లో పాటలు పాడారు. ఈటీవీ పాడుతా-తీయగా, దూరదర్శన్ యాదగిరి పాడనా తెలుగు పాట వంటి షోలలో పాల్గొన్నారు. జానపద, దేశభక్తి గీతాలను మధుర గళంతో ఆలపించి ఆల్బమ్‌లు విడుదల చేశారు. భర్త వినయ్‌కుమార్, తల్లిదండ్రులు మరియమ్మ, ప్రభుల ప్రోత్సాహంతో ఈ స్థాయికి రాగలిగానని మేఘప్రవంతి చెప్పారు.

వ్యవసాయ శాఖలో వసూల్ రాజాలు



ఈనాడు, నల్గొండ : 'గతంలో ఏం ఇచ్చారో ఇప్పుడు అనవసరం. నాకు మాత్రం దుకాణానికి రూ.10 వేల చొప్పున ఇవ్వాల్సిందే. లేదంటే మీ దుకాణాలు సక్రమంగా నడపలేరు. అనవసరంగా ఇబ్బందుల పాలు కావొద్దు'.. నల్గొండ జిల్లాలోని ఓ డివిజనల్ వ్యవసాయ అధికారి, ఇటీవల ఆయన్ను కలిసిన ఎరువులు, విత్తనాల దుకాణాల యజమానులకు చేసిన హుకూం ఇది. నల్గొండ జిల్లా వ్యవసాయ శాఖలో ఓ అధికారి వసూల్ రాజాగా మారారు. నెలన్నర క్రితం ఉమ్మడి జిల్లాలోని ఇతర జిల్లా నుంచి బదిలీ అయి వచ్చిన ఆయన.. వచ్చీ రాగానే వసూళ్లకు తెరలేపారు. ఎరువులు, విత్తనాల దుకాణాల నుంచి టార్గెట్లు పెట్టి మరీ అక్రమాలకు పాల్పడుతున్నారని సంబంధిత శాఖలో ప్రస్తుతం చర్చ సాగుతోంది. ఎరువులు, విత్తనాల దుకాణాలు ఎక్కువగా ఉండే మిర్యాలగూడ డివిజన్‌లో ఈ దందా ఎక్కువగా సాగుతున్నట్లు తెలిసింది. సదరు డివిజన్‌లో సుమారు 100 వరకు దుకాణాలుండగా.. ఒక్కో దుకాణం నుంచి రూ.10 వేలు, మొత్తంగా రూ.10 లక్షలను వసూలు చేయాలని శాఖలోని కొందరు కింది స్థాయి ఉద్యోగుల ద్వారా దుకాణాల యజమానులపై బెదిరింపులకు దిగుతున్నట్లు సమాచారం. దీంతో నేడో, రేపో వారంతా జిల్లా కలెక్టరును కలిసి తమ గోడును వెల్లబోసుకునేందుకు సిద్ధమవుతున్నారు. మరోవైపు శాఖలోని కొంత మంది మండల స్థాయి అధికారులు సైతం దుకాణాదారులను డబ్బుల కోసం వేధింపులకు గురి చేస్తున్నట్లు తెలిసింది.

'నిబంధనలు పాటించని దుకాణాదారులపై ఎలాంటి చర్యలు అయినా తీసుకోనివ్వండి. రైతులకు ఎమ్మార్పీ ధరలకే ఎరువులు, విత్తనాలు అందిస్తూ న్యాయంగా వ్యాపారం చేస్తున్న మాపైనా సంబంధిత అధికారులు నిత్యం డబ్బులివ్వాలని వేధిస్తున్నారు. ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేసి వసూల్ రాజాలపై చర్యలు తీసుకోవాల'ని మిర్యాలగూడలోని ఓ దుకాణాదారుడు 'ఈనాడు'కు వెల్లడించారు.

నకిరేకల్ పుర ఛైర్‌పర్సన్‌గా రజిత

నకిరేకల్, న్యూస్‌టుడే: నకిరేకల్ పురపాలక సంఘం ఛైర్‌పర్సన్‌గా చౌగోని రజిత (కాంగ్రెస్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత భారాస ఛైర్మన్‌పై కౌన్సిలర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాసం నెగ్గడంతో ఖాళీ అయిన స్థానానికి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో నల్గొండ ఆర్డీవో, ప్రత్యేక అధికారిణి శ్రీదేవి గురువారం ఎన్నిక నిర్వహించారు. పురపాలికలో మొత్తం 20 మంది వార్డు కౌన్సిలర్లకు గాను 17 మంది హాజరయ్యారు. ఛైర్‌పర్సన్ స్థానానికి 9వ వార్డు కౌన్సిలర్ చౌగోని రజిత పేరును ఒకటో వార్డు కౌన్సిలర్ కందాళ భిక్షంరెడ్డి ప్రతిపాదించగా 16వ వార్డు కౌన్సిలర్ గర్షకోటి సైదులు బలపర్చారని, ఎన్నిక ఏకగ్రీవంగా జరిగిందని ఆర్డీవో శ్రీదేవి ప్రకటించారు. రజితతో నూతన ఛైర్‌పర్సన్‌గా ప్రమాణస్వీకారం చేయించారు. కమిషనర్ డి. బాలయ్య పాల్గొన్నారు. పుర వైస్ ఛైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమారాణి, కౌన్సిలర్లు గాజుల సుకన్య, దైద స్వప్న, యాసారపు లక్ష్మి, పన్నాల పావని, వంటెపాక సోమలక్ష్మి, చౌగోని అఖిల, మట్టిపల్లి కవిత, చౌగోని రాములమ్మ, పోతుల సునీత, స్వాతి, గడ్డం స్వామి, బానోతు వెంకన్న, రాచకొండ సునీల్ ఈ ప్రత్యేక సమావేశానికి హాజరై రజితకు మద్దతిచ్చి అభినందించారు. మేజర్ పంచాయతీగా ఉన్న నకిరేకల్ 2020 డిసెంబరు 16న పురపాలికగా ఆవిర్భవించింది. 2021 మేలో తొలి పాలకవర్గం ఎన్నికైంది. ఐదేళ్ల కాలపరిమితి ముగియక ముందే అవిశ్వాసం ద్వారా ఛైర్మన్ స్థానం ఖాళీ కావడంతో చౌగోని రజిత పురపాలిక రెండో ఛైర్‌పర్సన్‌గా ఎన్నిక అయ్యారు.

★ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో నకిరేకల్‌ను ఆదర్శ పురపాలికగా అభివృద్ధి చేస్తానని నూతన ఛైర్‌పర్సన్ చౌగోని రజిత చెప్పారు.



నకిరేకల్: పుర ఛైర్‌పర్సన్‌గా ఎన్నికైన చౌగోని రజితకు ధ్రువపత్రం అందజేస్తున్న నల్గొండ ఆర్డీవో శ్రీదేవి, కమిషనర్ బాలయ్య



నకిరేకల్ పుర ఛైర్‌పర్సన్‌గా ఎన్నికైన రజితను సన్మానిస్తున్న వైస్ ఛైర్‌పర్సన్ ఉమారాణి, కాంగ్రెస్ నాయకులు

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

పెట్టుబడి దారులకు ఆహ్వానం మీరు ఎలాంటి బిజినెస్ & రిస్క్ చేయక్కర్లేదు మా యొక్క వెజ్ & నాన్ వెజ్ పచ్చళ్ళ వ్యాపారంలో పెట్టుబడి ప్రతిరోజు ఆదాయం పొందండి. 8143909459.

ఇంటి దగ్గర ఉండి వర్క్ చేసే గొప్ప అవకాశం. P/T: 20,000/-. F/T: 30,000/- ఆదాయం సంపాదించవచ్చును. ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజులేదు. ✆ 83309 63845.

JOBS

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీ/పు॥ ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ॥ 15-40 వేలు. ఫ్రీ రూమ్ + భో॥ Hyd. 9182260297.

7th to డిగ్రీ పా/ఫె ఖాళీగా ఉన్న 32 మంది స్త్రీ/పు లకు ఉద్యోగాలు. జీతం 14000 + 6000 Da + ఫ్రీ రూమ్, భోజనం. నల్గొండ ✆ 85198 91505

MARKETING/ SALES

WANTED FIELD EXECUTIVES
For Credit Card Recovery Collection (Reputed Bank)
★ Freshers (Or) Experience
★ DRA & Non DRA
★ Location : Suryapet, Miryalguda, Kodad & Bhongir
★ Qualification: 10th Pass
Cont: 9915960258, 9347434797, 8074941633

Book Your 5 Lines Classified Advertisement for B/W 355/- COLOUR 440/- (GST 5% Extra) Contact 96528 85838

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నల్గొండ
•నల్గొండ • మునుగోడు • నకిరేకల్

పేదలను ఇబ్బందులకు గురి చేయొద్దు

మునుగోడు, న్యూస్‌టుడే: మూసీ సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను ఇబ్బందులకు గురి చేస్తుందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారి ఐలయ్య అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అఖిలపక్ష పార్టీలతో చర్చించకుండా ఏకపక్ష నిర్ణయాలతో ప్రభుత్వం పేదలను వేధిస్తోందన్నారు. వేముల లింగస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం, భరత్, ముత్యాలు, శ్రీను, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక



గట్టుప్పల, న్యూస్‌టుడే: ఈనెల 4 నుంచి 6 వరకు కామారెడ్డిలో జరుగనున్న 69వ రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు మండల కేంద్రానికి చెందిన మాదగాని లక్ష్మీనర్సింహ ఎంపికైనట్లు నల్గొండ జిల్లా బ్యాడ్మింటన్ కార్యదర్శి బయ్యన్న గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) 80085 52710, 80085 66199 8008574421, 80085 74385

పోషణ భారమై.. ఆసరా కరవై



భర్త మరణ ధ్రువీకరణ పత్రంతో యాదమ్మ

చండూరు, న్యూస్‌టుడే: చండూరు మండలం తాస్కానిగూడెం గ్రామానికి చెందిన నకిరేకంటి యాదమ్మది పని చేస్తే కాని పూట గడవని నిరుపేద కుటుంబం. భర్త యాదయ్య మరణంతో ఇద్దరు పిల్లల పోషణ ఆమెకు మరింత భారమైంది. పెద్ద కుమారుడు చదువు మానేసి అమ్మకు చేయూత నివ్వాలని ఓ ఖార్ఖానాలో పని చేస్తున్నాడు. చిన్న కుమారుడు పదో తరగతి చదువుతున్నాడు. ప్రభుత్వం ప్రతి నెల పంపిణీ చేసే రేషన్ బియ్యమే దిక్కు. ఆర్థిక ఇబ్బందులు తాళలేక భర్త ఆత్మహత్యకు పాల్పడ్డారు. భర్త మరణ పత్రంతో స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో, పంచాయతీ కార్యాలయంలో పలుమార్లు దరఖాస్తు చేసుకుంది. ఏళ్లు గడుస్తున్నా నేటికీ పింఛన్ రాలేదు. ఈ విషయమై అధికారుల చుట్టూ తిరిగినా కనికరించడం లేదని ఆమె 'న్యూస్‌టుడే' ఎదుట వాపోయింది. ఉన్నతాధికారులు స్పందించి పింఛన్ మంజూరు చేయాలని అధికారులను కోరుతోంది.

రోడ్డు మధ్యలో గుంత .. మరమ్మతులు ఎప్పుడంటా..!



పొనుగోడు వెళ్లేదారిలో ఏర్పడిన గుంతలో కర్రలు

కురంపల్లి నుంచి పొనుగోడు వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది. గూన పగిలి పెద్ద గుంత ఏర్పడింది. ఈగుంతకు మరమ్మతులు చేయకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గుంత ఉందని గుర్తించేందుకు అందులో పెద్ద కర్రలను పెట్టారు. పొనుగోడు వాసులు గ్రామంలోకి రావాలంటే ఇదే ప్రధాన రహదారి. కల్వర్టు గూన పగిలి రెండు అడుగుల మేర రంధ్రం పడి ప్రమాదకరంగా మారింది. గతంలో ఈగుంతలో పడి పలువురికి గాయాలు కావడంతో స్థానికులు అందులో కర్రలను ఉంచారు. రోడ్డు ప్రమాదకరంగా ఉన్నా.. మరమ్మతులు చేయడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. న్యూస్‌టుడే, కనగల్

అత్యవసర విభాగం.. అవస్థలమయం



జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర విభాగంలోని ఈసీజీ పరీక్ష సెంటర్ వద్ద స్లాబ్ లీక్ అవుతుంది. ఆ వర్షపు నీటితో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. బండలపై జారి పడతామనే భయంతో బిక్కు బిక్కుమంటూ గోడలను పట్టుకుని ఈసీజీ కేంద్రానికి రోగులు వెళ్లాల్సిన పరిస్థితి. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని రోగులు కోరుతున్నారు. - ఈనాడు, నల్గొండ

పచ్చని చలువ పందిర్ల వలె..



చండూరు, న్యూస్‌టుడే: చండూరు మండలంలోని గుండ్లపల్లి గ్రామంలోకి ప్రవేశించే ముందు దారి పొడవునా ఇరువైపులా పచ్చని చెట్లు స్వాగతం పలుకుతున్నాయి. బాటసారులకు చలువ పందిర్ల వలె ఆహ్లాదకర వాతావరణాన్ని కలిగిస్తున్నాయి. గ్రామ శివారు నుంచి సుమారు కిలోమీటరు వరకు ఇరువైపులా పచ్చని చెట్లు ఏపుగా పెరిగాయి. ఈ దృశ్యాన్ని 'న్యూస్‌టుడే' క్లిక్‌మనిపించింది.

పకడ్బందీగా నిర్వహించాలి: అనితా రామచంద్రన్

కట్టంగూరు, న్యూస్‌టుడే: కుటుంబ డిజిటల్ కార్డు పైలట్ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశించారు. కట్టంగూరు మండలం రామచంద్రాపురంలో జరుగుతున్న సర్వేను గురువారం వేర్వేరుగా పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆధార్ కార్డు ఆధారంగా వయసు నమోదు చేయాలన్నారు. జడ్పీ సీఈవో ప్రేమ్‌కుమార్, తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో జ్ఞానప్రకాశ్ ఉన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ తహసీల్ కార్యాలయాన్ని పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తుల వివరాలను తహసీల్దార్ ప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు.



పరిశీలిస్తున్న నల్గొండ ఆర్డీవో శ్రీదేవి, పుర కమిషనర్ ముసాబ్ అహ్మద్ సయ్యద్

నల్గొండ జిల్లా పరిషత్తు: పారదర్శకంగా కుటుంబ సర్వే నిర్వహించాలని నల్గొండ ఆర్డీవో శ్రీదేవి అన్నారు. కుటుంబ డిజిటల్ కార్డు జారీ చేసేందుకు నల్గొండ పురపాలిక పరిధిలో పైలెట్ ప్రాజెక్టు కింద నాలుగో వార్డు కేశరాజుపల్లిలో సర్వే చేపట్టారు. గురువారం నల్గొండ ఆర్డీవో శ్రీదేవి, పుర కమిషనర్ సర్వేను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇంటింటి సర్వే నిర్వహించి వివరాలు నమోదు చేయాలన్నారు. మున్సిపల్ డీఈ అశోక్ పాల్గొన్నారు.

మునుగోడు: డిజిటల్ కార్డు సర్వేకి గ్రామస్థులందరూ అందుబాటులో ఉండి సహకరించాలని చండూరు ఆర్డీవో సుబ్రహ్మణ్యం అన్నారు. పైలెట్ డిజిటల్ కార్డుల జారీకి ప్రయోగాత్మకంగా ఎంపిక చేసిన మునుగోడు మండలం జమస్తాన్‌పల్లి గ్రామంలో ప్రారంభమైన ఇంటింటి సర్వేను ఆయన పరిశీలించారు. ఎంపీడీవో పూజ, తహసీల్దారు నరేందర్, డీటీ నరేష్, పంచాయతీ కార్యదర్శి సరిత ఉన్నారు.

చండూరు: చండూరులోని ఒకటోవార్డులో జరుగుతున్న డిజిటల్ సర్వేను ఆర్డీవో సుబ్రహ్మణ్యం పరిశీలించారు. 7వ తేదీ వరకు సర్వే వివరాల నమోదుకు అవకాశం ఉందన్నారు. తహసీల్దార్లు రాములు, శ్రీనివాస్, పుర కమిషనర్ మున్వార్‌అలీ, ఇన్‌ఛార్జి ఎంపీడీవో మాధవరెడ్డి, వైస్ ఛైర్‌పర్సన్ దోటి సుజాత పాల్గొన్నారు.

ఎంజీ కళాశాలలో వర్క్‌షాప్

నల్గొండ టౌన్, న్యూస్‌టుడే: ఉన్నత విద్య బోధనలో మార్పులు రావాల్సిన అవసరం ఉందని ఆంధ్రప్రదేశ్ కృష్ణా విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ వెంకయ్య పేర్కొన్నారు. గురువారం ఎంజీయూలోని ఆడిటోరియంలో ఐక్యూఏసీ, క్రస్ట్ సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ పాలసీస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక రోజు వర్క్‌షాప్‌లో పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రైవేటు, ప్రభుత్వ కళాశాలల్లో ఉన్నత ప్రమాణాలు పెరగాలని కోరారు. కళాశాలల్లో నాణ్యత ప్రమాణాలు మెరుగుపడినప్పుడే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని తెలిపారు. ఎంజీయూ రిజిస్ట్రార్ అల్వాల రవి, క్రస్ట్ ప్రతినిధి డా.కె.రమ, ఓయూ మాజీ సీవోఈ ప్రొ. లక్ష్మీపతిరావు, ఎంజీయూ వోఎస్డీ కె.అంజిరెడ్డి, మిర్యాల రమేశ్, వెంకటరమణారెడ్డి, వై.ప్రశాంతి, సుధారాణి, అరుణప్రియ, ప్రేమ్‌సాగర్, పీఆర్వో డా.ఎల్.మధు, మారం నాగేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.



ఎంజీయూ సదస్సులో మాట్లాడుతున్న కృష్ణా విశ్వవిద్యాలయం మాజీ వీసీ వెంకయ్య, చిత్రంలో ఎంజీయూ రిజిస్ట్రార్ రవి, తదితరులు

ఎన్నికల హామీలను విస్మరించిన ప్రభుత్వాలు : ప్రమీల

కేతేపల్లి, న్యూస్‌టుడే: నిత్యావసర సరుకుల ధరల అదుపులో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కొండా ప్రమీల చెప్పారు. మండలంలోని తుంగతుర్తి గ్రామంలో గురువారం సీపీఎం మండల కమిటీ సమావేశం జరిగింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించిన భాజపా, కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలపై పన్నులభారాన్ని మోపడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. సీపీఎం మండల కార్యదర్శి చింతపల్లి లూర్దుమారయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో బొజ్జ చినవెంకులు, ఎల్.రాజు, కె.శోభన్, ఎల్.వెంకన్న, ఎ.శ్రీనివాస్ పాల్గొన్నారు.



నల్గొండ చైతన్య జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

కొనసాగుతున్న బతుకమ్మ సంబరాలు

నల్గొండ టౌన్, న్యూస్‌టుడే: రంగు రంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, సంప్రదాయ దుస్తులతో ముస్తాబై వచ్చిన విద్యార్థినులు, అధ్యాపకులతో గురువారం నల్గొండ శ్రీ చైతన్య జూనియర్ కళాశాల సందడిగా మారింది. చప్పట్లు కొడుతూ విద్యార్థుల గొంతుకలు ఒక్కటై ఆలపించిన బతుకమ్మ పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ఉత్తమ బతుకమ్మలను పేర్చిన యువతులకు బహుమతులు ప్రదానం చేశారు. కళాశాల డైరెక్టర్లు తాటికొండ సురేందర్‌రెడ్డి, మల్లిఖార్జున్, ప్రిన్సిపల్ వెంగళ్ రావు పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం




కనగల్‌లో స్వర్ణకవచాలకృత దేవిగా అమ్మవారు



చంద్రగిరి విల్లాస్ కాలనీలో నిర్వహించిన దుర్గామాత ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు



మునుగోడు ప్రాచీన శివరామక్షేత్ర ఆలయంలో..



కట్టంగూరులోని శ్రీలక్ష్మీనారాయణ ఆలయం వద్ద..



చిట్యాల: అమ్మవారికి హారతి ఇస్తున్న వేముల పుష్ప



శాలిగౌరారంలో దుర్గాదేవి విగ్రహం వద్ద..



గట్టుప్పలలో దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎంపీపీ అవ్వారు గీత, పాలకవర్గ సభ్యులు



కనగల్ గ్రామంలో..

సంక్షిప్త సమాచారం

మెడికల్ విద్యార్థికి మంత్రి ఆర్థిక సాయం ... నల్గొండ జిల్లా పరిషత్తు: నల్గొండ పట్టణానికి చెందిన ఎంబీబీఎస్ విద్యార్థిని నిమ్మ యశ్వనితకు గురువారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ.60వేలు ఆర్థిక సాయం అందజేశారు. హనుమకొండ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ రెండో సంవత్సరం చదువుతున్న యశ్వనితది పేద కుటుంబం కావడంతో ఆర్థిక పరిస్థితిని వైస్ ఛైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ మంత్రి దృష్టికి తీసుకుపోయారు. స్పందించిన మంత్రి వెంటనే యశ్వనిత చదువు కోసం ఆర్థిక సాయాన్ని విద్యార్థిని తల్లి మంగకు అందజేశారు.

5న ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఎంపిక... నల్గొండ టౌన్: మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలో ఈనెల 5న ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఎంపిక నిర్వహిస్తున్నట్లు ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త పి.మద్దిలేటి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులు త్వరలో మహారాష్ట్రలో జరిగే వెస్ట్‌జోన్ ప్రీ రిపబ్లిక్ పరేడ్‌లో పాల్గొంటారని పేర్కొన్నారు. విద్యార్థులు సంబంధిత ధ్రువపత్రాలతో హాజరుకావాలని కోరారు.

మృతికి నివాళి... చిట్యాల గ్రామీణం: మండలంలోని తాళ్లవెల్లంల గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు దొడ్డి యాదయ్య(58) అనారోగ్యంతో మృతి చెందారు. ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేశ్, పామనుగుళ్ల అచ్చాలు, నర్సింహ, రాములు గురువారం మృతదేహానికి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నియామకం... నీలగిరి: మాల ప్రజా సంఘాల ఐకాస జిల్లా కన్వీనర్‌గా మధుబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం నల్గొండలో జరిగిన ప్రజా సంఘాల సమావేశంలో ఉద్యమ అవసరాల కోసం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. కోకన్వీనర్లుగా చింతపల్లి బాలకృష్ణ, అంగరాజు స్వర్ణలత, నామ చక్రవర్తి నియమితులయ్యారు. మాల ప్రజా సంఘాలు ఏకమై ఉద్యమాలు నిర్వహించాలని జాతీయ ఛైర్మన్ చెన్నయ్య సూచించారు. బాలకిషన్, వెంకటేశ్వర్లు, వెంకన్న, రమేశ్‌బాబు, నగేశ్, కిరణ్ పాల్గొన్నారు.

బీఎస్పీ జిల్లా అధ్యక్షుడి నియామకం... శాలిగౌరారం: బీఎస్పీ నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా శాలిగౌరారం మండలం మాధారం గ్రామానికి చెందిన మామిడి సైదులును నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ నియామక పత్రాలు అందజేశారు. ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో భాగంగా నియమించినట్లు సైదులు పేర్కొన్నారు.



మామిడి సైదులు

సినిమాలు

నల్గొండ కల్చరల్, నకిరేకల్, న్యూస్‌టుడే

నల్గొండ: **నటరాజ్:** దేవర, **తిరుమల:** సత్యం సుందరం, **వెంకటేశ్వర:** మత్తు వదలరా 2

నకిరేకల్: **రామకృష్ణ-** సత్యం సుందరం, **వెంకటేశ్వర-** దేవర

వీఆర్‌కు ఇద్దరు ఎస్సైలు

నల్గొండ నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో అక్రమ ఇసుకను అరికట్టడంలో విఫలమైన ఇద్దరు ఎస్సైలను వీఆర్‌కు అటాచ్ చేస్తున్నట్లు ఐజీపీ కార్యాలయం నుంచి గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయానికి ఆదేశాలు జారీ అయ్యాయి. వాడపల్లి ఎస్సై రవి, హాలియా ఎస్సై సత్తిరెడ్డిలతో పాటు కొండమల్లేపల్లిలో పనిచేస్తున్న హోంగార్డు యాదగిరిలను వీఆర్‌కు అటాచ్ చేస్తున్నట్లు ఐజీపీ సత్యనారాయణ ప్రకటన విడుదల చేశారు.

విద్యుదాఘాతంతో కూలీ మృతి

కేతేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని కాసనగోడు గ్రామంలో గురువారం విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. గ్రామస్థులు, పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన దండుగుల వెంకన్న(53) రోజూ మాదిరిగానే కూలీ పనికి వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చాడు. స్నానంచేసి బట్టలు ఆరేసే క్రమంలో దండెంవైరుకు విద్యుత్తు ప్రసారం అయి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వెంకన్న మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని కేతేపల్లి ఎస్సై ఎ.శివతేజ వివరించారు.



దండుగుల వెంకన్న

గుర్తు తెలియని వ్యక్తి...

నార్కట్‌పల్లి గ్రామీణం న్యూస్‌టుడే: గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన చెర్వుగట్టులో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు... గుర్తు తెలియని ఓ వ్యక్తి(46), ఆలయ సమీప ప్రాంతాల్లో కొంతకాలంగా భిక్షాటన చేస్తూ అక్కడే నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో అనారోగ్యంతో మృతి చెందినట్లు సీనియర్ అసిస్టెంట్ ఇంద్రసేనారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలిని సందర్శించిన ఎస్సై క్రాంతికుమార్ మృతదేహాన్ని మరణోత్తర పరీక్షల నిమిత్తం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

రెచ్చిపోతున్న చిల్లర దొంగలు

మునుగోడు, న్యూస్‌టుడే: పట్టణంలో కొద్ది రోజులుగా చిల్లర దొంగలు రెచ్చిపోతున్నారు. తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని గ్యాస్ సిలిండర్‌లను దొంగలిస్తున్నారు. పది రోజుల వ్యవధిలో పది సిలిండర్లకు పైగా దొంగలించినట్లుగా బాధితులు తెలిపారు. చీకటిమామిడి గ్రామ పంచాయతీ పరిధిలోని రాజీవ్‌నగర్ గ్రామానికి చెందిన యాదయ్యకు చెందిన మేకను బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం: చిరుమర్తి

కేతేపల్లి, న్యూస్‌టుడే: ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో అధికార పార్టీ విఫలమైందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు. రైతులకు వెంటనే రూ.2లక్షల రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతుధర్నా నిర్వహించారు. వానాకాలం పూర్తి కావొస్తున్నా.. రైతుబంధు పథకం డబ్బులు ఇవ్వలేదని చెప్పారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. భారాస మండలాధ్యక్షుడు మారం వెంకటరెడ్డి, కార్యదర్శి చిమట వెంకన్న, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బడుగుల శ్రీనివాస్‌యాదవ్, మహేందర్, కె.సైదిరెడ్డి, వి.చేతన్, బి.సురేశ్ పాల్గొన్నారు.



కేతేపల్లిలో జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నాలుగేళ్లుగా.. నిర్మాణం



చండూరు న్యూస్‌టుడే: చండూరు మండలం పుల్లెంల గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి 2020లో రూ.16 లక్షల వ్యయంతో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. నేటికి నాలుగేళ్లు గడుస్తున్నా పనులు పూర్తి కాలేదని గ్రామస్థులు వాపోతున్నారు. నిర్మాణం చివరి దశలో ఉన్నా.. నిధులు మంజూరు కాకపోవడంతో అసంపూర్తిగా నిలిచిపోయిందని వారు చెబుతున్నారు. దీనిపై పంచాయతీ రాజ్ ఏఈని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా స్పందించ లేదు.

విగ్రహ ప్రతిష్ఠ

కట్టంగూరు, న్యూస్‌టుడే: కట్టంగూరులోని గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీకంఠ మహేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. సోమగోని శంకర్‌గౌడ్, సత్తయ్యగౌడ్, శ్రీనివాస్, యాదయ్యగౌడ్ పాల్గొన్నారు.



కట్టంగూరులో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న స్థానికులు

మురుగు తొలగించండి



మండల కేంద్రంలోని బాలిశెట్టిగూడెం గ్రామంలో రోడ్డు పక్కన ఉన్న డ్రైనేజీ శుభ్రం చేయకపోడంతో దుర్వాస వస్తూ, దోమలు పెరిగి అనారోగ్యానికి గురవుతూ ఆసుపత్రి పాలవుతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. డ్రైనేజీలో పేరుకు పోయిన మురుగును తొలగించి ఇబ్బందులు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.
–శాలిగౌరారం, న్యూస్‌టుడే

రహదారులకు మరమ్మతులు చేయాలి

కట్టంగూరు, న్యూస్‌టుడే: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సత్వరమే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఇస్మాయిల్‌పల్లిలో జరిగిన సీపీఎం గ్రామశాఖ మహాసభలో మాట్లాడారు. రహదారులకు మరమ్మతులు చేయాలని కోరారు. జిల్లా కార్యవర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, మండల కార్యదర్శి సైదులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, నల్గొండ నందు

E.P.NO. 64 OF 2016 IN O.S NO. 727 OF 2014

Between:

నాగుబండి వెంకన్న, తండ్రి: సత్య నారాయణ, వయస్సు 48సం॥లు, వృత్తి: బిజినెస్, నివాసం: నల్గొండ పట్టణం & జిల్లా ..Decree holder

మరియు

దేప ఇంద్రారెడ్డి, తండ్రి: మాధవరెడ్డి, వయస్సు: 30సం॥లు, వృత్తి: వ్యవసాయము, నివాసం: దోరేపల్లి (గ్రామము) కనగల్ (మండలం), నల్గొండ జిల్లా ...Judgment debtor

బహిరంగ వేలం ప్రకటన

ఇందు మూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! సదరు పైన తెలిపిన పై డిక్రీ హోల్డర్ పైన పేర్కొన్న కేసులో తనకు రావలసిన బాకీ బాపత్తు రూపాయలు 4,67,453–00 (అక్షరాల నాలుగు లక్షల అరవై ఏడు వేల నాలుగు వందల యాభై మూడు రూపాయలు) ఈ.పి. వేసిన తేదీ నుండి వడ్డీ మరియు ఖర్చులు కలిపి క్రింద చూపబడిన షెడ్యూల్ ఆస్తిని బహిరంగ వేలం ద్వారా అమ్ముటకు కోర్టు వారు తేది. 22/10/2024 నాడు ఉదయం 10.30 ని॥లకు గౌరవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాల్‌లో బహిరంగ వేలం వేయుటకు నిర్ణయించనైనది. కావున ఆసక్తి గలవారు ఎవరు అయినా పై తేది నాడు బహిరంగ వేలంలో పాల్గొని క్రింద చూపబడిన షెడ్యూల్ ఆస్తిని ఖరీదు చేసుకొనవచ్చును.

వేలం వేయు షెడ్యూల్ ఆస్తి వివరములు

నివాస ఇల్లు ప్లాటు నెంబర్.215, with survey Nos. 621/ఇ, 622/రూ, 623/ఉ, 622/లూ, 623/లూ, 621/ఔ, 622/ఈ, 622, 621, విస్తీర్ణం 200.00 చదరపు గజాలు మామిళ్లగూడెం గ్రామ పంచాయతీ, నల్గొండ మండలం & జిల్లా హద్దులు ఉత్తరం: 30" రోడ్, దక్షిణం: ప్లాటు నెంబర్ 182, ఉత్తరం: 30" రోడ్డు, పడమర: ప్లాటు నెంబర్ 216

1. ఫీల్డ్ అసిస్టెంట్ విలువ రూ: 8,00,000/–
2. మార్కెట్ విలువ: 3,40,000/–
3. డిక్రీ హోల్డర్ విలువ: 9,00,000/–
4. Judgment debtor విలువ: Nill

1. ఈ.పి. ఆస్తి పైన ఏ విధమైన అన్యాక్రాంతములు లేవు

(కోర్టు వారి అనుమతితో)

ఇట్లు: **తోట శేఖర్,** Advocate
శాంతి నగర్, నల్గొండ.
సెల్: 99486 30621

నల్గొండ
తేది: 4/10/2024

తూకం యంత్రాలను సరి చూడాలి

స్పందనకు వందనం

నల్గొండ గ్రామీణం, న్యూస్‌టుడే: మార్కెట్ కమిటీల ద్వారా ధాన్యం కొనుగోలు తూకం యంత్రాలను తూనికల కొలతల శాఖ జిల్లా అధికారి రామకృష్ణ నల్గొండ ఏఎంసీ గోదాంలో గురువారం పరిశీలించారు. 'ఈనాడు'లో గురువారం ధాన్యం కొనుగోళ్లపై తేలని స్పష్టత వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. తూకం యంత్రాలను పరిశీలించి సీల్ వేసి ధ్రువపత్రాలను కమిటీ అధికారులకు అందించారు. కొనుగోలు కేంద్రం ఇన్‌ఛార్జిలు యంత్రాలను తీసుకువెళ్లే ముందు పరిశీలించాలన్నారు. జిన్నింగ్ మిల్లుల వారు కూడా వేయింగ్ యంత్రాలను ధ్రువీకరించుకోవాలని తెలిపారు. మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనాథ్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రారంభం కాని కొనుగోలు కేంద్రం

నల్గొండ గ్రామీణం: నల్గొండలోని ఆర్జాలబాయి కొనుగోలు కేంద్రం గురువారం ప్రారంభానికి అధికారులు సిద్ధం చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా దీనిని ప్రారంభిస్తామని తెలిపారు. సాయంత్రం 5గంటల సమయంలో వర్షం పడటంతో ప్రారంభం వాయిదా వేశారు.




(c) eenadu

మిర్యాలగూడ
• మిర్యాలగూడ • నాగార్జునసాగర్ • దేవరకొండ

జాతీయ స్థాయి చిత్ర లేఖన విజేతలకు అభినందన

మిర్యాలగూడ, న్యూస్‌టుడే: హైదరాబాద్ యంగ్ ఇన్వాయిస్ ఇంటర్నేషనల్ సంస్థ వారు నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీలలో పతకాలు సాధించిన విజయ్ చిత్రలేఖన అకాడమీ విద్యార్థులను మండల విద్యాధికారి బాలు నాయక్ గురువారం అభినందించారు. స్థానికంగా మండల విద్యాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు పతకాలు అందజేశారు. చిత్రకారుడు విజయకుమార్ విద్యార్థులు విధుర్, ఆధ్య, రిత్విక్‌రెడ్డి, సాయి, మన్వితారెడ్డి, హర్షిత్‌గౌడ్, శృతికీర్తన, డార్మిక్, తన్విక్, ఆరోహి, రాంసాయి, అన్విత, తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ, న్యూస్‌టుడే:

? దేవరకొండ పట్టణంలోని మహబూబ్‌నగర్ రోడ్డులో గల విద్యుత్ వైర్లు కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి.
ఆర్.నాగార్జున్, దేవరకొండ

✔ పరిశీలించి సరిచేయిస్తాం.
-జమీరుద్దీన్, ట్రాన్స్‌కో ఏఈ దేవరకొండ

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) 77994 92939 99121 74975 98487 81656

మిర్యాలగూడ పట్టణం, న్యూస్‌టుడే:

? పట్టణంలోని విద్యానగర్‌లో ఖాళీ స్థలాల్లో వ్యర్థాలతో పాటు పిచ్చి మొక్కలు మొలిచి దోమలు, విష పురుగులతో అనేక ఇబ్బందులు పడుతున్నాం. కృష్ణ, మిర్యాలగూడ.

✔ ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు, పిచ్చి మొక్కలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం.
ఎండీ యూసుఫ్, పుర కమిషనర్, మిర్యాలగూడ.

సాగర్ కేఎన్‌హెచ్‌కు కాయకల్ప్ అవార్డు



సాగర్‌లోని కమలానెహ్రూ ఏరియా ఆసుపత్రి

నాగార్జునసాగర్, న్యూస్‌టుడే: నాగార్జునసాగర్‌లోని కమలానెహ్రూ ఆసుపత్రికి రాష్ట్ర స్థాయి కాయకల్ప్(స్వచ్ఛభారత్) అవార్డు లభించినట్లు ఆసుపత్రి సీఎంవో భాను ప్రసాదు నాయక్ తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర వైద్య శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రులలో అమలు చేస్తున్న సౌకర్యాల విషయంలో నియమించిన కమిటీ సాగర్ ఆసుపత్రిని సందర్శించి 2023-24 ఆర్థిక సంవత్సరానికి కాయకల్ప్ అవార్డు ప్రకటించినట్లు తెలిపారు. ఈ అవార్డుతో పాటు ఆసుపత్రి అభివృద్ధికి రూ.లక్షను మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆసుపత్రికి కాయకల్ప్ అవార్డు లభించినందుకు వైద్య విధాన పరిషత్ ఉన్నతాధికారులు, ఆసుపత్రి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

నిధులొచ్చాయ్.. కష్టాలు తీరనున్నాయ్!

మిర్యాలగూడ, న్యూస్‌టుడే: మిర్యాలగూడ పట్టణంలోని నల్గొండ రోడ్డులో తడకమళ్ల రహదారి కూడలి నుంచి తాళ్లగడ్డ ఆంజనేయస్వామి ఆలయం వరకు రెండు కిలోమీటర్ల మేర విస్తరణకు గాను రూ.15 కోట్ల నిధులు మంజూరయ్యాయి. పురపాలిక నిధులు రూ.15 కోట్లతో ప్రస్తుతం ఉన్న రహదారిని 11 మీటర్ల వెడల్పుతో విస్తరించేందుకు గతంలో అధికారులు ప్రతిపాదించగా ఇంజినీరింగ్ అధికారులు ఆమోదించారు. సగటున 33 అడుగుల వెడల్పు ఉండేలా రహదారిని విస్తరించటంతో పాటు రెండు వైపులా వర్షం నీరు ప్రవహించేందుకు డ్రైనేజీ నిర్మించి, విద్యుత్తు దీపాలతో అలంకరించనున్నారు. పట్టణం నుంచి తడకమళ్ల గ్రామం వైపునకు వెళ్లేందుకు ఉన్న ఈ మార్గం ప్రస్తుతం ఇరుకుగా ఉండగా వాహనాల రద్దీ ఎక్కువై ప్రమాదాలు జరుగుతున్నాయి. విస్తరణ పనులు పూర్తి చేస్తే ప్రజలకు ఎంతో సౌకర్యం కలుగుతుంది. విస్తరణకు నిధులు విడుదలైనందున సాధ్యమైనంత తొందరగా పనులు ప్రారంభిస్తామని డీఈ వెంకన్న తెలిపారు.



మిర్యాలగూడ పట్టణంలోని తడకమళ్ల ప్రధాన రహదారి

సురక్షిత నీటిని అందించేందుకు కృషి చేయాలి

చింతపల్లి, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రతి ఇంటికి సురక్షిత నీటిని సరఫరా చేసేందుకు గ్రామ పంచాయతీ వాటర్‌మెన్, సహాయకులు కృషి చేయాలని ఎంపీడీవో సుజాత అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం చింతపల్లి, మర్రిగూడ మండలాలకు చెందిన వాటర్‌మెన్‌లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. డిప్యూటీ ఈఈ కె.నగేష్, ఏఈలే వెంకటేశ్వర్లు, శేఖర్ పాల్గొన్నారు.

అనాథల సేవకు అంతర్జాతీయ అవార్డు అందజేత

మిర్యాలగూడ, న్యూస్‌టుడే: అనాథలకు 20 ఏళ్లుగా సేవలందిస్తున్న మిర్యాలగూడ ఫెయిత్ బంజారా అనాథాశ్రమ నిర్వాహకుడు హన్యానాయక్‌కు దుబాయి టూరిజం శాఖ అంతర్జాతీయ సేవా అవార్డు అందజేశారు. గత నెల 29న దుబాయిలో ఏర్పాటు కార్యక్రమంలో టూరిజం శాఖ ప్రతినిధులు హన్యానాయక్ దంపతులకు బహుమతి అందజేసి సత్కరించారు

హైదరాబాద్‌కు ప్రత్యేక బస్సులు

దేవరకొండ, న్యూస్‌టుడే: దేవరకొండ ఆర్టీసీ బస్‌స్టేషన్ నుంచి సంతోష్‌నగర్ వరకు దసరా సెలవుల సందర్భంగా రెగ్యులర్ బస్సులతో ప్రత్యేక సర్వీసులు నడుపనున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ రమేష్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5 నుంచి 11 వరకు 52 బస్సు సర్వీసులు, 13 నుంచి 16 వరకు 32 సర్వీసులు నడుస్తాయని పేర్కొన్నారు.

ఆరోగ్య రక్షణపై అవగాహన

అడవిదేవులపల్లి, న్యూస్‌టుడే: దామరచర్ల మండల పరిధిలోని బొత్తలపాలెం ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య రక్షణ, అందాన్ని సంరక్షించుకునే విషయమై స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంవో డాక్టర్ జుబైర్ అహ్మద్ అవగాహన కల్పించారు. వైద్యశాలలో రోగులకు అందే వైద్య సేవలు, ప్రాథమిక చికిత్సల్లో మెళకువలు నేర్చుకున్నారు. ట్రైనర్ దుర్గ, కవిత, విద్యార్థులు ఉన్నారు.

అక్రమ కట్టడాలు నిర్మిస్తే చర్యలు

చింతపల్లి, న్యూస్‌టుడే: గ్రామాల్లో అక్రమ కట్టడాలను నిర్మిస్తే చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి మురళి అన్నారు. మండలంలోని గొల్లపల్లిలో కొనుగోలు చేసిన స్థలంలో అక్రమంగా ఫంక్షన్ హాల్, షట్టరు నిర్మించారని జర్పుల కల్యాణ్ నాయక్ ఫిర్యాదు చేయడంతో డీపీవో గురువారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా కట్టడాలు నిర్మించిన, అధికారులకు తప్పుడు సమాచారం అందించిన చర్యలు తీసుకుంటామని అన్నారు. డీఎల్‌పీవో రామచరణ తదితరులు పాల్గొన్నారు.



గొల్లపల్లి గ్రామ శివారులో కొలతలను పరిశీలిస్తున్న డీపీవో మురళి

యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడికి అభినందన

మిర్యాలగూడ పట్టణం, న్యూస్‌టుడే: యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఉదయ్ భానును మిర్యాలగూడకు చెందిన రాష్ట్ర అధ్యక్ష అభ్యర్థి, ప్రస్తుత రాష్ట్ర కార్యదర్శి మిట్టపల్లి వెంకటేష్ అభినందించారు. ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో గురువారం ఉదయ్ భానును మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు స్థానికంగా తెలిపారు.

అంగన్‌వాడీలో బతుకమ్మ వేడుకలు

చింతపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని మదియగౌరారంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకుని చిన్నారులు రంగు రంగుల పువ్వులను సేకరించి బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయిని లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మదియగౌరారంలో బతుకమ్మలతో చిన్నారులు

నేత్రదానం అభినందనీయం

మిర్యాలగూడ పట్టణం, న్యూస్‌టుడే: తమ కుటుంబ సభ్యులు మరణించిన బాధలోనూ ఇతరుల కుటుంబాల్లో వెలుగులు నింపేలా నేత్రదానానికి ముందుకు రావడం అభినందనీయమని డైమండ్ నేత్రనిధి వ్యవస్థాపకుడు మామిడి శ్రీనివాస్ అన్నారు. మిర్యాలగూడకు చెందిన ముండ్రు నాగమణి(47) గురువారం అనారోగ్యంతో మృతి చెందగా.. కుటుంబ సభ్యుల అంగీకారంతో నేత్రాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. కార్యక్రమంలో మిట్టపల్లి విజయభాస్కర్, టెక్నీషియన్ రమేష్ పాల్గొన్నారు.

✦ మండల పరిధిలోని యూసుఫ్ ముల్లూరుకు ప్రధానోపాధ్యాయుడు ముండ్రు శ్రీనివాస్ సతీమణి నాగమణి అనారోగ్యంతో మృతి చెందగా.. విషయం తెలుసుకున్న పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట గుడిపాటి కోటయ్య, గుర్రకొండ సుదర్శన్‌రెడ్డి, మదార్, వెంకటేశ్వర్లు, ఉస్మాన్, అశోక్, రాపోలు పరమేష్, వడ్డేపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌కు ఇద్దరు ఎస్సైలు

నల్గొండ నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో అక్రమ ఇసుకను అరికట్టడంలో విఫలమైన ఇద్దరు ఎస్సైలను వీఆర్‌కు అటాచ్ చేస్తున్నట్లు ఐజీపీ కార్యాలయం నుంచి గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయానికి ఆదేశాలు జారీ అయ్యాయి. వాడపల్లి ఎస్సై రవి, హాలియా ఎస్సై సత్తిరెడ్డిలతో పాటు కొండమల్లేపల్లిలో పనిచేస్తున్న హోంగార్డు యాదగిరిలను వీఆర్‌కు అటాచ్ చేస్తున్నట్లు ఐజీపీ సత్యనారాయణ ప్రకటన విడుదల చేశారు.

అంకిత భావంతో పనిచేస్తే గుర్తింపు

కొండమల్లేపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులు అంకితభావంతో పని చేస్తూ ప్రజలకు చేరువగా ఉన్నప్పుడే వారికి సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ అన్నారు. గురువారం బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో రాంరెడ్డి, నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన బాలరాజురెడ్డికి కార్యాలయం సిబ్బంది ఏర్పాటు చేసిన అభినందన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. దూదిపాల శ్రీధర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచి గంధం సురేష్, ఢాకు నాయక్, సరస్వతి, జైహిందర్ పాల్గొన్నారు.

శ్రీ దేవీ శరన్నవరాత్రి వేడుకలు ప్రారంభం



శ్రీకనకదుర్గ అమ్మవారికి ఆభరణాలు అందజేస్తున్న నాయకులు, కమిటీ సభ్యులు

మిర్యాలగూడ, న్యూస్‌టుడే: శ్రీ దేవి శరన్నవరాత్రి వేడుకలు పట్టణంలోని రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమం శ్రీ అష్టలక్ష్మి మందిరంలో గురువారం ప్రారంభమయ్యాయి. ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్ దంపతులకు జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభించారు. పట్టణంలోని ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొని పూజలు చేశారు. ప్రధాన కార్యదర్శి నరేందర్, మట్టయ్య, సోమన్న, జానకి రాముడు, జగన్నాథరావు, అంజిబాబు పద్మ, అరుణ, భవాని, కల్యాణి పాల్గొన్నారు.

మిర్యాలగూడ గ్రామీణం: యాద్గార్‌పల్లిలో శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో కమిటీ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్‌రెడ్డి గురువారం పూజలు ప్రారంభించారు. గాయం రజిత, కరుణాకర్‌రెడ్డి, గుంటి శ్రీను, గోపి, సాయన్న, కంచర్ల దీపు, సిద్ధు, రామచంద్ర, రాజశేఖర్‌రెడ్డి సురేష్, దేవి, తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి: మండల కేంద్రంలోని మహిషాసుర మర్ధిని ఆలయంలో అమ్మవారు గురువారం భక్తులకు బాల త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి భక్తులచేత కుంకుమార్చన తదితర పూజా కైంకర్యాలు చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నాగార్జునసాగర్: నాగార్జున సాగర్‌లో దేవీ నవరాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం పైలాన్‌లోని వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నవరాత్రులలో గురువారం అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు.

దేవరకొండ: దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు గురువారం దేవరకొండలో వైభవంగా ప్రారంభమయ్యాయి. దుర్గామాతను ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రతిష్ఠించారు.



చింతపల్లి: తక్కళ్లపల్లిలో

కొండమల్లేపల్లి: స్థానిక సాగర్‌రోడ్డులో గల వాసవీమాత ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ, శ్రీధర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, పాండరయ్య, నర్సింహ పాల్గొన్నారు.

చింతపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం దుర్గామాత ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చింతపల్లి, తక్కళ్లపల్లి, పి.కె.మల్లేపల్లితో పాటు పలు గ్రామాల్లో దుర్గామాత విగ్రహాలను ప్రతిష్ఠించారు.

మిర్యాలగూడ పట్టణం: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం మిర్యాలగూడలో వైభవంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని పలు ఆలయాలు, వార్డుల్లోని కూడళ్లలో అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



దేవరకొండలోని ఖిల్లాబజార్‌లోని ఆంజనేయ స్వామి దేవాలయంలో దుర్గామాత ఊరేగింపులో పాల్గొన్న ఆలయ కమిటీ

త్రిపురారం: దేవి నవరాత్రి ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. మండలంలోని పలు గ్రామాల్లో దసరా పండగ సందర్భంగా కనకదుర్గాదేవి విగ్రహాలను ప్రతిష్ఠించారు. దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు గ్రామాల్లో భవానీ మాలలు ధరించారు.

హాలియా: మండలంలో పలు గ్రామాల్లో శ్రీదుర్గా శరన్నవరాత్రి పూజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గురువారం అమ్మవారి విగ్రహాలు నిలుపుకుని మొదటిరోజు శ్రీబాలా త్రిపురసుందరి దేవి అలంకరణలో పూజలు జరిపారు.



మిర్యాలగూడలోని శాంతినగర్‌లో నవరాత్రి ఉత్సవాల్లో ..



హాలియా: శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ..



పూజలో పాల్గొన్న మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ-శ్రీధర్‌రెడ్డి దంపతులు, కమిటీ సభ్యులు



శ్రీ అష్టలక్ష్మి మందిరంలో శ్రీ దేవి శరన్నవ రాత్రి వేడుకల్లో భక్తులు

డిజిటల్ కుటుంబ కార్డుల సర్వే ప్రారంభం



పట్టణంలోని 23 వార్డులో ఇంటింటి సర్వే పర్యవేక్షిస్తున్న కమిషనర్ యూసుఫ్, తహసీల్దారు హరిబాబు

మిర్యాలగూడ గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని రుద్రారంలో డిజిటల్ కార్డు సర్వేను మండల అభివృద్ధి అధికారి శేషగిరి శర్మ, మండల పంచాయతీ అధికారి మాతంగి రమేష్ టీం లీడరుగా ముగ్గురు సభ్యులతో రెండు బృందాలుగా గురువారం సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి శేషగిరి శర్మ మాట్లాడారు. ఐదు రోజుల్లో సర్వే పూర్తి చేయాల్సి ఉందన్నారు. సబ్ కలెక్టరు అమిత్ నారాయణ్, తహసీల్దార్ హరిబాబుతో కలసి మధ్యాహ్నం పరిశీలించి సూచనలు చేశారు. అధికారులు, కార్యదర్శులు బంటు సైదులు, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ:డిజిటల్ కుటుంబ కార్డుల నమూనా ఇంటింటి సర్వే మిర్యాలగూడ పట్టణంలోని 23 వార్డులో గురువారం ప్రారంభమైంది. పుర కమిషనర్ యూసుఫ్, తహసీల్దారు హరిబాబుల పర్యవేక్షణలో పురపాలిక, రెవెన్యూ సిబ్బంది అశోక్‌నగర్ ప్రాంతంలోని పలు ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యుల సమగ్ర వివరాలు సేకరించి వాటిని నమోదు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ యూసుఫ్ మాట్లాడారు. పురపాలిక, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నాగార్జునసాగర్: నందికొండ పురపాలక సంఘం పరిధిలో డిజిటల్ కుటుంబ సర్వే ప్రారంభమైంది. ఈ సందర్భంగా నందికొండ మున్సిపల్ కమిషనర్ శ్రీను మాట్లాడారు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న డిజిటల్ కుటుంబ సర్వే కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీలోని 11వ వార్డులో పైలెటు ప్రాజెక్టు నిర్వహించినట్లు తెలిపారు. ప్రత్యేకాధికారి రాజ్‌కుమార్, పుర కమిషనర్ శ్రీను, తహసీల్దార్ సరోజ పావని, రెవెన్యూ ఆర్ఐలు శ్రీనివాసరెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

దేవరకొండ: పట్టణంలో గురువారం కుటుంబ డిజిటల్ కార్డు సర్వే పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన 20వ వార్డులో కొనసాగింది. ఈ సర్వేను దేవరకొండ ఆర్డీవో శ్రీరాములు పరిశీలించారు. సర్వేలో ప్రతి కుటుంబానికి కుటుంబ డిజిటల్ కార్డు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. తహసీల్దార్ సంతోష్ కిరణ్, కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరి, పురపాలిక ఏఈ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.



నందికొండ మున్సిపాలిటీ II వార్డులో సర్వే నిర్వహిస్తున్న అధికారులు



దేవరకొండ పట్టణంలోని పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన 20వ వార్డులో కుటుంబ డిజిటల్ కార్డు సర్వే నిర్వహిస్తున్న ఆర్డీవో శ్రీరాములు

త్రిపురారం: మండలంలోని కొణతాలపల్లిలో గురువారం కుటుంబ డిజిటల్ సర్వే ప్రారంభమైంది. గ్రామంలో మొత్తం 200 గృహాలు ఉండగా మొదటి రోజు 53 గృహాలను ఇంటింటి సర్వే చేశారు. గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్‌కుమార్, తహసీల్దార్, ప్రమీల, ఎంపీడీవో విజయకుమారి రెండు బృందాలుగా ఏర్పడి సర్వే చేశారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

అడవిదేవులపల్లి, న్యూస్‌టుడే: అడవిదేవులపల్లి 33బై11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో సత్రశాల ఫీడర్‌కు కొత్త బ్రేకర్ పనులు చేయనున్న నేపథ్యంలో ఉప కేంద్రం పరిధిలోని అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ ఏఈ శ్రీను నాయక్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వరకు అడవిదేవులపల్లి, ఉల్సాయిపాలెం, ముదిమాణిక్యం, గోనియాతండా, చాంప్లాతండా, వస్రాంతండా, జిలకరకుంటతండా, హాంతండా, తాటిచెట్టుతండా, వీర్లపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

కొవ్వొత్తుల ప్రదర్శన

మిర్యాలగూడ పట్టణం, న్యూస్‌టుడే: రైతు చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో లకిమ్‌పూర్ ఘటనలో అమరులైన రైతులకు సీపీఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం రాత్రి మిర్యాలగూడలో కొవ్వొత్తుల ప్రదర్శనతో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బీకార్ మల్లేష్, సత్యనారాయణరావు, గోవిందరెడ్డి, కోటిరెడ్డి, రాజేష్, రామకృష్ణ, లింగానాయక్ తదితరులు పాల్గొన్నారు.

వలస కూలీ మృతి

మిర్యాలగూడ గ్రామీణం, న్యూస్‌టుడే: మద్యం మత్తులో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన గురువారం మండల పరిధిలోని శ్రీనివాసనగర్ గ్రామ పంచాయతీ పరిధిలో వెలుగులోకి వచ్చింది. గ్రామీణ ఎస్సై పి.లోకేష్ వెల్లడించిన వివరాల ప్రకారం... ఓ డైరీ సమీపంలో బీడు భూమిలో పడిపోయి ఉన్న ఓ వ్యక్తి మృతదేహం పక్కన మద్యం సీసా, చెప్పులు ఉండటం గొర్రెల కాపరులు చూసి ఆ డైరీ కూలీలకు తెలియజేశారు. వారు చూసి పరిశీలించి తమతో వచ్చిన షేక్ ఉస్మాన్(45)గా గుర్తించి, వెంటనే 100 సమాచారం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాపట్ల జిల్లా చిన్న గుంజాం గ్రామానికి చెందిన షేక్ ఉస్మాన్ నలుగురి గ్రామస్థులతో కలిసి వారం రోజుల క్రితం నిర్మాణ పనుల కోసం వచ్చారన్నారు. బుధవారం స్వగ్రామానికి వెళ్తున్నట్లు తోటి కూలీలకు చెప్పి వెళ్లారన్నారు. భోజనం చేయకుండా మద్యం తాగడంతోనే మృతి చెంది ఉండొచ్చని తెలిపారు. షేక్ ఉస్మాన్‌కు భార్య మెహ్రీన్, కుమారులు ఉన్నారని ఎస్సై లోకేష్ చెప్పారు. తోటి కూలీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.



షేక్ ఉస్మాన్ అలీ

కురిసిన వర్షం... నిలిచిన నీరు



కోదాడ-జడ్చర్ల 167 జాతీయ రహదారిలో దేవరకొండ రోడ్డులో నిలిచిన వర్షపు నీరు

కొండమల్లేపల్లి, న్యూస్‌టుడే: మండలంలో గురువారం సుమారు 3 గంటల పాటు వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారు. స్థానిక బస్టాండ్ నుంచి శ్రీమన్నారాయణ కాలనీ, ప్రభుత్వ పాఠశాలకు వెళ్లేదారిలో, దేవరకొండ రోడ్డులో వర్షపు నీరు నిల్వడంతో రాకపోకలకు ఆటంకం కలిగింది.

నిడమనూరు: దాదాపు వారం రోజులుగా విపరీతమైన ఎండ, ఉక్కపోతతో అల్లాడిపోతున్న నిడమనూరు మండల వాసులకు గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షం ఉపశమనం కలిగించింది. గురువారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఐదు గంటల వరకు భారీ వర్షం కురిసింది. నాలుగు గంటల సమయంలో భారీ శబ్దంతో, మండలంలోని బంకాపురంలో పొలంలో ఉన్న ఓ విద్యుత్తు నియంత్రిక దగ్గరలో పిడుగుపడటంతో విద్యుత్తు నియంత్రిక తీగలు తెగిపోయాయి. ఆ సమయంలో ఆ చుట్టుపక్కల ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు.



పిడుగుపడటంతో తెగిన విద్యుత్తు తీగలు

సినిమాలు

మిర్యాలగూడ పట్టణం, న్యూస్‌టుడే

రాఘవ: దేవర, వెంకటేశ్వర: దేవర, శ్రీనివాస: సత్యం సుందరం, విట్రోస్: మత్తు వదలరా-2, దేవర, సత్యం సుందరం

జవాబు ప్రకటన

తేది: 27-08-2024 ఈనాడు తెలుగు దిన పత్రిక, నల్లగొండ జిల్లా ఎడిషన్ మిర్యాలగూడ జోన్‌లో పేజి నెం.8లో శ్రీ ఏచూరి శ్రీనివాస్, శ్రీ జి.పెంటారెడ్డి, న్యాయవాదులు, మిర్యాలగూడ గార్లచే శ్రీ నోముల శ్రీనివాస్, తండ్రి: సైదయ్య, నివాసము: మిర్యాలగూడ గారి తరపున ప్రచురింపబడిన దానికి నా క్లయింట్ శ్రీ నోముల కిశోర్ కుమార్, తండ్రి: సైదయ్య, నివాసము: విద్యానగర్, మిర్యాలగూడ గారి తరపున ఈ జవాబు ప్రకటన జారీ చేయనైనది.

సదరు ప్రకటనలో పేర్కొన్న విధంగా సదరు నోముల శ్రీనివాస్ గారికి సదరు షెడ్యూల్ ఆస్తిలో ఎటువంటి హక్కు లేదు. సదరు దావా నెం. 89 ఆఫ్ 2024లో నా క్లయింట్ నోముల కిశోర్ కుమార్ గారు సరియైన సమాధానంతో (Written Statement ను) సదరు కేసులో దాఖలు చేసినారు. సదరు నోముల శ్రీనివాస్ వాస్తవ విషయాలను దాచిపెట్టినందున ఈ జవాబు ప్రకటనను నా క్లయింట్ జారీ చేయదలచినారు.

గత 28 సంవత్సరాల క్రితం సదరు నోముల శ్రీనివాస్ ఉమ్మడి కుటుంబ నివాస గృహమును విడిచిపెట్టి తన భార్య తన సంతానముతో వేరే ఇంట్లో నివాసము ఉంటున్నాడు. సదరు నా క్లయింట్ యొక్క అక్క గారైన జోర్రిగల లక్ష్మి, నా క్లయింట్ తండ్రి గారైన నోముల సైదయ్య, సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై హక్కు దస్తావేజు నెం. 7006/2023 గల దానిని తేది. 12-10-2023న నా క్లయింట్ పేరున రిజిస్ట్రేషన్ చేసినారు.

లోగా నా క్లయింట్, సదరు నోముల శ్రీనివాస్ గార్లకు మేనత్త భర్త అయిన శ్రీ కల్లూరి నర్సయ్య @ నర్సింహ్మ పేరున తప్పుడు వీలునామా సృష్టించి ఇంటి నెం. 1-193 విద్యానగర్ (కోర్టు ఎదురు బజారులో) మిర్యాలగూడలోని దానిని సదరు నోముల శ్రీనివాస్ తన పేరున మున్సిపల్ రికార్డు ట్రాన్స్‌ఫర్ చేయించుకొని గంగరాజు అనే వ్యక్తికి విక్రయించి రిజిస్టర్డ్ దస్తావేజు నెం. 1570/2022, తేది. 21-02-2022న సదరు గంగరాజు పేరున రిజిస్ట్రేషన్ చేసినాడు. సదరు దస్తావేజు చెల్లనేరదని నా క్లయింట్ మహారాజశ్రీ రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, మిర్యాలగూడలో OS. No. 366/2022 గల దావాను దాఖలు చేయగా, అది పెండింగ్‌లో కలదు.

సదరు నోముల శ్రీనివాస్ నా క్లయింట్‌కు కన్నతల్లి అయిన రాములమ్మ గారు చేసినట్లుగా ఒక వీలునామాను సృష్టించి, తన వలుకుబడితో మిర్యాలగూడ మున్సిపాలిటిలో తన తల్లి పేరున ఉన్న ఇంటి నెం. 28-651 గల దానిని తన పేరున ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడు. సదరు నోముల శ్రీనివాస్ నా క్లయింట్ యొక్క తల్లి తండ్రి బాగోగులను చూడలేదు. సదరు ప్రకటన షెడ్యూల్ ఆస్తిపై నోముల శ్రీనివాస్ గారికి ఎటువంటి హక్కులు లేవు. అని ఇందుమూలంగా తెలియపరచనైనది.

నా క్లయింట్‌కు సదరు ఆస్తిపై సర్వ సంపూర్ణ స్వాధీనానుభవము కలదు. మరియు సర్వ హక్కులు కలవని ఇందుమూలంగా తెలుపనైనది. మరియు సదరు ప్రకటనను విత్‌డ్రా చేసుకోవాల్సినదిగా నా క్లయింట్, మీ క్లయింట్‌ను కోరడమైనది.

షెడ్యూలు: నల్గొండ జిల్లా, మిర్యాలగూడ రెవెన్యూ మండలము, మిర్యాలగూడ మున్సిపాలిటీ బ్లాక్ నెంబర్ 1 యందలి సర్వే నెంబర్ 539 యందలి మున్సిపల్ డోర్ నెంబర్ 1-253, విస్తీర్ణం: 121 చదరపు గజములు గల దానిలో నిర్మించినటువంటి గృహమునకు హద్దులు:

ఉత్తరం: మిడతపల్లి ప్రసాద్ గారి గృహము; దక్షిణం: ఆర్ అండ్ బి రోడ్డు, మిర్యాలగూడ టు ఖమ్మం; తూర్పు: జోర్రిగల చెన్నమ్మ గారి గృహము; పడమర: నోముల చిన సైదయ్య గారి గృహము.

ఇట్లు: సం/- కె.రామకృష్ణ, అడ్వకేట్, సీతారాంపురం, మిర్యాలగూడ పట్టణము, నల్లగొండ జిల్లా. సెల్: 98494 92852.

(c) eenadu